తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 04.03.2025 | సంపుటి : 11 సంచిక : 232 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




# కృష్ణాజలాల్లో న్యాయబద్ధమైన వాటా కేటాయించండి

- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపీ
- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ.. పలు అంశాలపై వినతి


## గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు , సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,

మిగతా 2లో..



## ఆహా.. అనోరా

హాలీవుడ్ చిత్రానికి అస్కార్ అవార్డుల పంట
అన్ని విభాగాల్లో ఉత్తమ చిత్రంగా పురస్కారాలు కైవసం
అంగరంగ వైభవంగా ఆస్కార్ వేడుక

యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగవైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమనటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయనటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్దానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు.

9లో





## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో పిల్

2లో

100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే..

## ఏపీలో పరీక్షసెంటర్లు రద్దు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది.

మిగతా 2లో..

## ఆదివారంలోగా అక్రమ హోర్డింగులు తొలగించాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్(జనంసాక్షి):** నగరంలో అనుమతి లేని ప్రకటనల హోర్డింగులను తొలగించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని చెప్పారు. హోర్డింగులు తొలిగించేందుకు

మిగతా 2లో..



## సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు

- రాజస్థాన్ విద్యుత్ సంస్థతో కలిసి సంస్థ చారిత్రాత్మక ఒప్పందం
- ఇరు రాష్ట్రాలు సంయుక్తంగా 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు
- రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మతో డిప్యూటీ సీఎం భట్టి సంప్రదింపులు

**జైపూర్(జనంసాక్షి):** సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి

మిగతా 2లో..

భవిష్యత్ తరాల కోసం

## జీవవైవిధ్యాన్ని కాపాడాలి

ప్రపంచదేశాలకు పిలుపునిచ్చిన మోదీ
గుజరాత్‌లోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రంలో పర్యటించిన ప్రధాని



9లో

## ఐఆర్‌సీటీసీ, ఐఆర్ఎఫ్‌సీకి నవరత్న హోదా

**ఢిల్లీ(జనంసాక్షి):** రైల్వేకు సంబంధించి రెండు ప్రభుత్వరంగ సంస్థలకు కేంద్రం నవరత్న హోదా ఇచ్చింది. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నవరత్న హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. నవరత్న హోదా కలిగిన 25వ కంపెనీగా ఐఆర్‌సీటీసీ గుర్తింపు పొందగా..

మిగతా 2లో..



## ఏంతుల్లే ఎమ్మెల్సీలు వీరే..

వెలువడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు

నల్గొండ-ఖమ్మం-వరంగల్‌లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ నుంచి భాజపా బలపరిచిన మల్కా కొమురయ్య జయకేతనం


ఉత్తరాంధ్రలో గాదె శ్రీనివాసులు రెడ్డి విజయం

**హైదరాబాద్/విజయవాడ(జనంసాక్షి):** ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లో మూడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మరో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇటీవల మొత్తం ఆరు (మూడు టీచర్, మూడు గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఉదయం నుంచి రౌండ్‌ల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టగా.. మూడు ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు తేలాయి. ఉత్తరాంధ్రలో గాదె శ్రీనివాసులు రెడ్డి విజయం సాధించగా.. తెలంగాణలోని నల్గొండ-ఖమ్మం- వరంగల్‌లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి, కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ నుంచి భాజపా బలపరిచిన మల్కా కొమురయ్య జయకేతనం ఎగురవేశారు. నల్గొండలో తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టగా.. రెండో ప్రాధాన్యత ఓట్లతో

మిగతా 2లో..

## అమెరికాకు రుణపడి ఉంటాం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానిస్తే మరోసారి భేటీకి వెళ్తా
ఆ దేశంతో ఖనిజాల ఒప్పందంపై కుదిరితే డీల్‌కూ సిద్ధమే: జెలెన్‌స్కీ
ఐరోపా నుంచి తమకు పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైంది



**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపర్చింది. ట్రంప్‌తో భేటీ వివాదంగా మారడంతో ఆ సమావేశాన్ని అర్థంతరంగా ముగించుకొని బయటకు వచ్చేశారు జెలెన్‌స్కీ ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా ఆయన అగ్రరాజ్యంతో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో డీల్‌కు తాను సిద్ధమేనన్నారు. అంతేకాదు.. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపుపై చర్చించేందుకు ఆదివారం లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం జరిగింది. ఇందులో జెలెన్‌స్కీ పాల్గొన్నారు. అనంతరం తాజా పరిణామాలపై ఆయన స్పందించారు. "అమెరికా తో సత్సంబంధాలను కాపాడుకోగలను. నిర్మాణాత్మక సంభాషణ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానిస్తే

మిగతా 2లో..

## అక్రమవలసదారులతోనే ముప్పుఎక్కువ

పుతిన్ కంటే వారే డేంజర్:ట్రంప్

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువ అని అన్నారు. ఈమేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన

మిగతా 2లో..

సీఎం తప్పిదాల వల్ల తెలంగాణ

## సంక్షోభంలోకి

తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు
ఎస్ఎల్‌బీసీలో ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కి.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది
రాష్ట్రంలో పడిపోయిన వృద్ధిరేటు .. కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ : కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే

మిగతా 2లో..



## అమెరికాలో మళ్లీ కార్చిచ్చు

ఉత్తర, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి విధింపు
జపాన్‌లో 30 ఏళ్లలో అతిపెద్ద కార్చిచ్చు..

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికాలోని ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చు వ్యాపించింది. ఇప్పటికే వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది దానిని ఆర్పేందుకు తీవ్ర స్థాయిలో

మిగతా 2లో..



## భావప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు

పోలీసులు దానిని ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించి సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయ్యిందని, పోలీసులు కనీసం ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. రెచ్చగొట్టే పాటను షేర్ చేశారనే ఆరోపణలపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ విధంగా స్పందించింది. ఈ కేసు తీర్పును రిజర్వ్

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 04.03.2025

## సీఎం తప్పిదాల వల్ల సంక్షోభంలోకి తెలంగాణ

అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవ లం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వం సమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేర మని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయు గాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.ఎస్ఎల్‌బీసీలో సెంటీ మీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

## అక్రమవలసదారులతోనే ముప్పుఎక్కువ

చెందాల్సిన పని లేదు. మన దేశంలోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్స్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టిసారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. తమదేశంలో ఉండటానికి సరైన పత్రాలు లేని, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని ట్రంప్ వెనక్కి పంపుతున్నారు. ఈక్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై నిరసన వ్యక్తమవుతోన్నా వెనక్కి తగ్గడం లేదు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆయా దేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను అమెరికా వినియోగిస్తోంది. అక్రమంగా వలసవెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. అలాగే తాను తీసుకున్న చర్యల వల్లే అమెరికా–మెక్సికో సరిహద్దుల్లో అక్రమ వలసలు భారీగా తగ్గినట్లు ఇప్పటికే ఆయన వెల్లడించారు.ఫిబ్రవరిలో కేవలం 8,326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టుబడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జోబైడెన్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశంలోకి మూడు లక్షలమంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సీబీపీ విడుదల చేసిన నివేదికలను ఉటంకించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ట్రంప్ ప్రకటనను పలు వార్తాసంస్థలు తప్పుబట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటివారంలో 7,287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని.. కేవలం 65శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

## అమెరికాకు రుణపడి ఉంటాం

మరోసారి భేటీకి వెళ్తా. తీవ్రమైన, నిజమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎప్పుడూ నేను సిద్ధమే. ఖనిజాల ఒప్పందంపై ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే దానిపై సంతకం చేసేందుకు నేను సిద్ధమే" అని జెలెన్‌స్కీ వెల్లడించారు.అనంతరం సామాజిక మాధ్యమాల్లో వీడియో సందేశం విడుదల చేశారు. "ఐరోపా నుంచి మాకు పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైంది. శాంతి పునరుద్ధరణ అనే ప్రధాన అంశంపై అంతా ఐక్యంగా ఉన్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు వాస్తవమైన భద్రతా హామీలు ముఖ్యం. యూకే, ఐరోపా సమాఖ్య, తుర్కియే వంటి దేశాలు దీనిపై కృతనిశ్చయంతో ఉన్నాయి. ఇక్కడ అమెరికా ప్రాధాన్యతను కూడా మనం అర్థం చేసుకోవాలి. యునైటెడ్ స్టేట్స్ నుంచి మాకు అందుతున్న సాయంపై మేం ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. వారికి కృతజ్ఞతలు తెలపని రోజు లేదు. మా స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్న వారికి ధన్యవాదాలు. సుదీర్ఘ యుద్ధం కాదు.. మాకు శాంతి కావాలి. అందుకే భద్రతా హామీలు ముఖ్యమని మేం చెబుతున్నాం" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్‌స్కీ గతవారం శ్వేతసౌధానికి వెళ్లారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌లకు ఆగ్రహం తెప్పించింది. సాయం అందించిన దేశానికి కృతజ్ఞతలు చెప్పడం మాని.. అవమానిస్తున్నారంటూ వారు జెలెన్‌స్కీపై మీడియా ముందే మండిపడ్డారు. ఈ చర్చలు కాస్తా రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే శ్వేతసౌధం నుంచి జెలెన్‌స్కీ బయటకు వచ్చేశారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో పిల్

హైదరాబాద్(జనంసాక్షి):ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొంటున్నాయని.. 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ తెలిపారు. సహాయక చర్యలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని చెప్పారు. ఏజీ తెలిపిన వివరాలను నమోదు చేసిన హైకోర్టు.. పిల్‌పై విచారణను ముగించింది.

# కృష్ణాజలాల్లో న్యాయబద్ధమైన వాటా కేటాయించండి



పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టుల కు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించు కోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహ ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలిమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు.

## ఆదివారంలోగా అక్రమ హోర్డింగులు తొలగించాలి

ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన హోర్డింగులను హైడ్రా తొలగిస్తుందని, అక్రమ హోర్డింగుల తొలగింపులో మినహాయింపులు ఉండవని తెలిపారు. హోర్డింగుల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచాలనేదే హైడ్రా లక్ష్యమని చెప్పారు.

## ఐఆర్‌సీటీసీ, ఐఆర్ఎఫ్‌సీకి నవరత్న హోదా

ఐఆర్ఎఫ్‌సీని 26వ కంపెనీగా అప్‌గ్రేడ్ చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఐఆర్‌సీటీసీ రూ.4270.18 కోట్ల వార్షిక టర్నోవర్ కలిగి ఉంది. ఐఆర్ఎఫ్‌సీ వార్షిక టర్నోవర్ రూ.26,644 కోట్లుగా ఉంది.కేంద్ర ప్రభుత్వరంగ కంపెనీలకు మినీరత్న, నవరత్న, మహారత్న పేరుతో మూడు రకాల హోదాలను కేంద్రం కేటాయిస్తుంటుంది. ఆర్థికంగా, నిర్వహణ పరంగా నిర్ణీత స్థాయిని అందుకున్నాక ఆయా సంస్థలకు ఈ హోదాను కేంద్రం ఇస్తుంటుంది. ఈ గుర్తింపు పొందిన సంస్థలు పెట్టుబడులు, ఇతర విషయాల్లో సొంతంగా నిర్ణయం తీసుకోగలవు. నవరత్న కంపెనీలు రూ.1000 కోట్ల వరకు లేదా మొత్తం విలువలో 15 శాతం మేర ప్రభుత్వ ఆమోదం లేకుండా పెట్టుబడులు పెట్టొచ్చు. ఇప్పటికే భారత్ ఎలక్ట్రానిక్స్, కంటెయినర్ కార్పొరేషన్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, ఆయిల్ ఇండియా, వైజాగ్ స్టీల్ వంటి ప్రభుత్వరంగ సంస్థలకు నవరత్న హోదా ఉంది.

## భావప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు

చేసింది.గుజరాత్ జామ్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఓ సామూహిక వివాహాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ పాల్గొన్నారు. అనంతరం ఓ పద్యంతో కూడిన వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాలో షేర్ చేయడం వివాదాస్పదమైంది. ఆ పాట ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొంటూ జనవరి 3న ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ తొలుత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ.. అక్కడ ఆయనకు ఊరట లభించలేదు. దీంతో ప్రతాప్‌గఢీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) కింద భావప్రకటనా స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి వివరించింది. అది కేవలం పద్యం మాత్రమేనని, అనువాదంలో కొంత సమస్య ఏర్పడి ఉండవచ్చని అభిప్రాయపడింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు పోలీసులు కొంత సున్నితత్వాన్ని ప్రదర్శించాలని పేర్కొంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు అవుతుండగా.. కనీసం ఇప్పటికైనా భావప్రకటనా స్వేచ్ఛ గురించి పోలీసులు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది.

## అమెరికాలో మళ్లీ కార్చిచ్చు

యత్నిస్తున్నారు. దక్షిణ కరోలినా రాష్ట్ర అటవీ సంరక్షణ విభాగం ప్రకారం.. ఇప్పటికే 4.9 చదరపు కిలోమీటర్ల మేరకు అటవీ భూమి దగ్ధమైపోయింది. ఇప్పటి వరకు ఈ కార్చిచ్చులో ఎవరు గాయపడినట్లు, ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం లేదు.సౌత్ కరోలినాలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ హెన్రీ మెక్‌మాస్టర్ ప్రకటించారు. ఇక పరిస్థితిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నిస్తునట్లు వెల్లడించారు. మొత్తం 175 ప్రదేశాల్లో మంటలు వ్యాపించాయని వెల్లడించారు.నార్త్ కరోలినాలో నాలుగు వేర్వేరు అటవీప్రాంతాల్లో రేగిన కార్చిచ్చుతో 161 హెక్టార్లు దగ్ధమయ్యాయి. వీటిల్లో ఉవారీ నేషనల్ ఫారెస్ట్‌లో చెలరేగిన మంటలు అతిపెద్దవని అధికారులు చెబుతున్నారు. జపాన్‌లో గత 30 ఏళ్లలో ఎన్నడూ చూడనంత అతిపెద్ద కార్చిచ్చు వ్యాపించింది. దీంతో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఇప్పటి వరకు 4,500 ఎకరాల్లో అటవీ సంపద కాలి బూడిదయ్యింది. ఈ మంటలు అసలు ఇప్పట్లో శాంతించేలా లేవని అధికారులు చెబుతున్నారు. ఆ దేశ ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అంచనాల ప్రకారం ఈ కార్చిచ్చును తొలుత బుధవారం గుర్తించారు. నాడు కనీసం 84 ఇళ్లను ఇది కాల్చేసింది. అదే సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం దాదాపు 4,600 మందిని ఇళ్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. 1,200 ఇళ్లలోని వారిని అత్యవసర వసతి ప్రదేశాలకు తరలించారు. దాదాపు 1,700 మంది సిబ్బంది మంటలను ఆర్పేందుకు తరలించారు. సహాయక చర్యల కోసం విమానాలను కూడా రంగంలోకి దించారు. 1992లో హోక్కైడో వచ్చిన కార్చిచ్చుతో పోలిస్తే ఇది చాలా పెద్దది. నాడు అది 1,000 హెక్టార్ల అటవీ భూమిని దగ్ధం చేసింది.

## ఏపీలో పరీక్షసెంటర్లు రద్దు

తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు ఉంది

# పంతుళ్ల ఎమ్మెల్సీలు వీరే..

సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. గుంటూరు.. ఆధిక్యంలో ఆలపాటి మరోవైపు, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ భారీ ఆధిక్యంలో కొనసాగు తున్నారు. మూడో రౌండ్‌లో ఆలపాటి రాజాకు 16,722 ఓట్లు రాగా.. పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 7,403 ఓట్లు వచ్చాయి. మూడో రౌండ్ ముగిసేసరికి ఆలపాటి 30,065 ఓట్ల మెజార్టీతో దూసుకుపోతున్నారు. మొదటి రౌండ్‌లో ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు, మూడో రౌండ్‌లో 16,722 ఓట్లు చొప్పున రాగా.. సమీప ప్రత్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710, మూడో రౌండ్‌లో 7403 చొప్పున ఓట్లు సాధించారు. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లు కాగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తున్నారు.విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపులో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం–విజయనగరం–విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో పది మంది పోటీ చేయగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేయడంతో శ్రీనివాసులు నాయుడు విజయం ఖాయమైంది. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. దాదాపు 1000కి పైగా ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా ఉండగా.. తొలి నుంచి ఆధిక్యంలో కొనసాగిన పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీశారు. బ్యాలెట్లను కట్టలు కట్టేందుకు 12గంటల సమయం పట్టింది.ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. మొత్తం 8 రౌండ్లలో ఫలితాలు వెలువడనున్నాయి. రాత్రి 10.30గంటల తర్వాత తొలి రౌండ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిప్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.నిజామాబాద్ –ఆదిలాబాద్ – మెదక్ – కరీంనగర్ టీచర్, గ్రాడ్యుయేట్ స్థానాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా దాదాపు 2.5లక్షల ఓట్లు పోలయ్యాయి. లక్ష ఓట్లను విభజించే ప్రక్రియను పూర్తి చేసిన సిబ్బంది.. 8వేల ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. మరో లక్షన్నర ఓట్ల విభజన చేపట్టనున్నారు.

తొలి ప్రాధాన్యత ఓట్లలో 50శాతం కంటే ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులను విజేతలుగా ప్రకటిస్తారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో విజేత తేలకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు రోజులు పట్టే అవకాశం ఉంది.

# సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు

1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదం ఛేడదనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ శ్రీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ శ్రీ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయిఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో,అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# ఇంకా ఎన్నేండ్లు?

- ముందుకు సాగని కోర్టా - చనాక బ్యారేజి పనులు
- పదేళ్లు గడుస్తున్న ఇంకా నిర్మాణ దశలోనే..
- పదేండ్ల నుంచి ఇదిగో బ్యారేజ్ అదిగో బ్యారేజ్
- ఒక్క ఎకరంకు నీరు అందని వైనం



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాకు సరిహద్దులో ఉన్న పెన్ గంగా నదిపై బ్యారేజిని నిర్మించాలనే ఆలోచనతో గత ప్రభుత్వ హయాంలో 2016వ సంవత్సరంలో 386 కోట్ల అంచనా వ్యయంతో కోర్ట - చానాక బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు పదేండ్ల నుంచి నెమ్మదిగా కొన సాగుతూనే ఉన్నాయి. ఈ బ్యారేజి నిర్మాణ పనులు పూర్తి అయితే అదిలాబాద్ ఇంకా బోథ్ నియోజక వర్గాల్లో సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కాని వారి ఆశలు ఆడి ఆశలుగానే మిగిలి పోతున్నాయి. పదేండ్లు గడుస్తున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అదికారులు మాత్రం బ్యారేజ్ కు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే పనులను తిరిగి చేపడతాం అని స్పష్టం చేస్తున్నారు.కోర్ట ఛనాక బ్యారేజి నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ఇంక సాగు నీటి కాలువల నిర్మాణం పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. హత్తి ఘాట్ పంప్ హౌస్ పనులను పూర్తి చేసి వెట్ రన్ నిర్వహించిన కూడ మరి ఇప్పటి దాకా ఆయకట్టుకు చుక్క నీరుపారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్యారేజి నిర్మాణంపై దృష్టి పెడుతుందని భావించినప్పటికీ సంవత్సరం గడిచి పోయిందే తప్ప బ్యారేజి యొక్క కాలువల నిర్మాణపు పనులు ఎక్కడి కక్కడే నిలిచి పోతున్నాయి.ఈ పనులు పూర్తి కావాలంటే మరో రెండేండ్ల సమయం పట్టే విధంగా కనిపిస్తుంది. అది కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అయితేనే. నిధులు లేవన్న కారణం తోనే పనులను చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే మాట వినిపిస్తోంది. గడిచిన పదేండ్ల నుంచి పనులు నత్త నడకగా నడుస్తున్నాయే తప్ప వేగంగా ముందుకు సాగడం లేదు. ఇష్టారీతిన బ్యారేజి నిర్మాణ పనుల అంచనాల వ్యయం పెంచేయడం కారణంగా నిధులు విడుదల కాక పోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతుంది. నిర్మించిన పనుల వద్ద పిచ్చి మొక్కలు ఏపుగ పెరిగి పోయి కనిపిస్తున్నాయి. మరో వైపు అధికారుల పర్యవేక్షణ కూడ లేక పోవడంతో పనుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే బ్యారేజీ నిర్మాణపు పనులు పెండింగ్ లోనే ఉండే అవకాశాలు లేక పోలేదు. కావున ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఈ బ్యారేజి నిర్మాణం పనుల వైపు ద్రుష్టి సారించి మిగిలి పోయిన పనులను త్వరిత గతిన పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

# బెల్లంపల్లిలో ర్యాగింగ్ కలకలం

- సీఓఈలో ఘటన
- చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ డిమాండ్



**బెల్లంపల్లి, మార్చ్ 3 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో సోమవారం ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల (సెంటర్ ఆఫ్ ఎద్యుకేషన్) లో చక్రధర్ అనే 8వ తరగతి విద్యార్థిని బట్టలు విప్పి సిగరెట్ తాగాలంటూ ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేసినట్లు సమాచారం. కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడుతున్న విషయాన్ని ప్రిన్సిపల్ శ్రీధర్ కు పదవ తరగతి విద్యార్థి నిఖిల్ తెలపడంతో అతన్ని కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులు కళాశాలలో చితకబాదారు. ఈ రెండు సంఘటనలతో బెల్లంపల్లి సిఓఈలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. కళాశాలలో విద్యార్థులపై దాడి చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. కళాశాల ప్రారంభం నుండి ఉత్తమ క్రమశిక్షణకు, ఉత్తమ ఫలితాలకు కేరాఫ్ గా నిలిచింది. కళాశాలలో విద్యార్థుల ప్రతిభా పాటవాలు, టెన్త్, ఇంటర్మీడియట్ తో పాటు ఎంసెట్, ఐఐటి, జేఈఈ, నీట్ ఫలితాల్లో ర్యాంకుల ప్రభంజనం తో రాష్ట్రస్థాయిలో ఈ కళాశాల గుర్తింపు పొందింది. అత్యుత్తమ బోధనలో గురుకులాలకే వన్నెతెచ్చింది. గతంలో ఇక్కడ ప్రిన్సిపల్ గా పనిచేసిన ఐనాల సైదులు నేతృత్వంలో అధ్యాపక బృందం ఫలితాల సాధనకు కృషి చేసింది. బదిలీల్లో భాగంగా ప్రిన్సిపాల్ ఐనాల సైదులు గత సంవత్సరం జూలై 13న ఖమ్మం ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో ముదోల్ మండలం బాలుర గురుకులం ప్రిన్సిపల్ శ్రీధర్ బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు. 6 నెలల కాలంగా కళాశాలలో విద్యా సంబంధిత కార్యక్రమాలు ఎక్కడా కనిపించలేదు. ఈ క్రమంలో కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడడం ఉపాధ్యాయుల బాధ్యత రాహిత్యాన్ని స్పష్టం చేసింది. ఇప్పటికైనా కళాశాలలో విద్యార్థుల విద్యా సంబంధిత కార్యక్రమాలపై దృష్టి సాధించడంతోపాటు ర్యాగింగ్ చర్యలను అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# క్యాప్టివ్ కోల్ మైనింగ్‌లో స్వేచ్ఛగా బొగ్గు అమ్మకం

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)




గుజరాత్‌లోని గాంధీన గర్‌లో జరిగిన బొగ్గు రంగం, వాణిజ్య బొగ్గు గనుల వేలం రోడ్-షోలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ప్రసంగిస్తూ, భారతదేశ ఇంధన భద్రతకు బొగ్గు ఆధారం మరియు రాబోయే దశాబ్దాలలో దాని ఔచిత్యం అలాగే ఉంటుందని అన్నారు.బొగ్గు రంగాన్ని మరింత పోటీతత్వంతో, పారదర్శకంగా మరియు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి భారత ప్రభుత్వం అనేక సంస్కరణాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. గతంలో బొగ్గును క్యాప్టివ్ వాడకానికి మాత్రమే పరిమితం చేసేవారు, ఇప్పుడు దానిని స్వేచ్ఛగా విక్రయించవచ్చు, వాణిజ్య మైనింగ్‌ను కొత్త కోణానికి తీసుకువెళుతుంది.వేలం ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సమర్థవంతంగా చేశామని, పెట్టుబడిదా రులకు కనీస అడ్డంకులతో వ్యాపారం చేసే అవకాశాన్ని కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. విధాన సంస్కరణలు, లాజిస్టిక్స్ మద్దతు , పర్యావరణ అనుకూల మైనింగ్ ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వడంతో సహా పెట్టుబడిదారులకు సాధ్యమైన అన్ని మద్దతులను అందించడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఉద్ఘాటించారు.బొగ్గు రంగంలో సాంకేతిక ఆవిష్కరణలు, బొగ్గు గ్యాసిఫికేషన్, పర్యావరణపరంగా సున్నితమైన మైనింగ్ పద్ధతుల వినియోగం పెరగడాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది బొగ్గు రంగాన్ని దీర్ఘకాలికంగా స్థిరంగా మరియు పర్యావరణ అనుకూలంగా మారుస్తుంది, భారతదేశ ఇంధన సరఫరాను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వాతావరణ లక్ష్యాల సాధనకు దోహదపడుతుంది.బొగ్గు గనుల రంగంలోని కొత్త పెట్టుబడిదారులు, వ్యాపార సంస్థలు, సాంకేతిక నిపుణులు ఈ వృద్ధి ప్రయాణంలో భాగం కావాలని దూబే పిలుపునిచ్చారు. బొగ్గు రంగాన్ని స్వావలంబన, వినూత్న మరియు స్థిరమైన అభివృద్ధి ఆధారితంగా మార్చడానికి భారత ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.

# వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

- ఈఎన్టీ సమస్యలను ఆరోగ్య శ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం
- వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, మార్చి 03 (జనంసాక్షి) :** వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగల్గడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ పోస్టర్ ను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయం అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ,ఈ వ్యాధిని నియంత్రణకూ కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీ కీ శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్ ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుప్రతి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

- 10వేలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్‌ను పట్టుకున్న అధికారులు

**నిజామాబాద్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** రూ. 10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్‌లో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తులో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# పాత లేఅవుట్లలో కబ్జాల జోరు

- హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు

**హైదరాబాద్, మార్చి 03 (జనంసాక్షి) :** పాత లే ఔట్లను చెరిపేసి తమ ప్లాట్లతో పాటు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన పార్కులు, రహదారులను కబ్జాచేసేస్తున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. 1980 - 1990 సంవత్సరాల కాలంలో వేసిన లే ఔట్లు మాయం చేసి.. భూమినంతా తమ ఆధీనంలోకి తీసుకున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించిన హైడ్రా ప్రజావాణిలో మొత్తం 49 ఫిర్యాదులందాయి. ఇందులో ఎక్కువగా నగర శివార్లలోని లే ఔట్లకు సంబంధించినవి ఉన్నాయి. భూములకు ధరలు పెరగడంతో.. గతంలో తమకు అమ్మినవారే కొన్ని చోట్ల కబ్జాలు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. పంచాయతీ లే ఔట్లను వ్యవసాయ భూములుగా మార్చేసి.. సాగు చేసుకుంటున్నారని ఫిర్యాదులందాయి.

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదుర్‌గుల్ గ్రామంలో 1980 దశకంలో 2684 ప్లాట్లతో చాణక్యపురి లేఔట్ వేయగా.. 2024 వచ్చేసరికి అందులో 30 ఎకరాల మేర కబ్జాకు గురైందని పలువురు ఫిర్యాదు చేశారు. ఆ లే ఔట్లోని పార్కులు, రహదారులు కూడా కబ్జాకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 58, 59లో ఉన్న ఎన్ ఎం ఆర్ - దివ్యానగర్ లే ఔట్‌లో తాము ప్లాట్లు కొనగా... ఇప్పుడవి కనిపించడంలేదని పలువురు ప్లాట్ల యజమానులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇలా 66 ప్లాట్లు గల్లంతయ్యాయని.. ఇప్పుడక్కడ వ్యవసాయం చేస్తున్నారని వాపోయారు. ఇందులో పార్కులు, రహదారులు కూడా ఉన్నాయని.. ఈ లే ఔట్‌ను కాపాడాలని పలువురు కోరారు. గచ్చిబౌలిలోని గోపన్నపల్లిలోని టీఎన్‌జీవో కాలనీలో ఉద్యోగులకు కేటాయించిన భూములను కొంతమంది టీఎన్‌జీవో ప్రతినిధులుగా పేర్కొని 8 ఎకరాలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని టీఎన్‌జీవో కాలనీ సంక్షేమ సంఘం (గచ్చిబౌలి) ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా చెంగిచర్ల గ్రామంలోని సర్వే నంబరు 7, 10లో వేసిన శ్రీపురం కాలనీలో పార్కులు, రహదారులు కబ్జాకు గురయ్యాయని.. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే గూగుల్ మ్యాప్‌లు, సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులను పరిశీలించి.. సమగ్ర విచారణకు అధికారులను ఆదేశించడంతో ఫిర్యాదుదారులు ఊపిరి పీల్చుకున్నారు. అక్కడికక్కడే అధికారులకు ఫిర్యాదులను అందజేసి.. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడుతామని కమిషనర్ హామీ ఇవ్వడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ సర్కార్ భేష్

- జాతీయ రైతు సంఘాలు ప్రశంస



**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోందని జాతీయ రైతు సంఘాల నాయకులు అన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నాయకుల బృందం సభ్యులు రెండు రోజులుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బీఆర్కే భవన్ లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను కలిసింది. రాష్ట్రంలో రైతులు, వ్యవసాయ కోసం అమలవుతున్న పథకాలపై ఆరా తీశారు. ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిదంగా రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా రైతులు రుణ విముక్తులయ్యారని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.. జాతీయ రైతుసంఘం బృందానికి వివరించారు. అదేవిదంగా సన్నాలకు 500 రూపాయల బోనస్ ద్వారా రాష్ట్రంలో సన్నాల సాగు అమాంతం పెరిగిందని దాని ద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నట్లు తెలిపారు. ఇక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు కూడా వివరించారు. జాతీయ రైతు సంఘం నేతలు సైతం రెండు రోజులుగా రాష్ట్రంలో పర్యటించిన విషయాలపై కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తో చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని జాతీయ రైతు సంఘాల నాయకులు కొనియాడారు. తెలంగాణకు వచ్చిన జాతీయ రైతు సంఘాల నాయకులను రైతు కమిషన్ సన్మానించింది.

# మతపరమైన దాడులు ఆగేలా చర్యలు తీసుకోండి

- వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోండి
- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కు మైనార్టీల ఐక్యవేదిక వినతి



**జోగులాంబ గద్వాల (జనంసాక్షి) :** మత మైనార్టీలపై దాడులను ఆపడానికి తగుచర్యలు తీసుకోవాలని, వక్ఫ్ బిల్లును ఉప సంహరించుకోవాలని మైనార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. దేశంలో రోజురోజుకు మత మైనార్టీల పై దాడులు సర్వ సాధారణమయ్యాయని, కేంద్ర ప్రభుత్వ వత్తాసుతోనే ఇటువంటి దాడులు జరుగు మన్నాయనే ఆరోపణ, వేదన వారిలో వుంది. అగ్నికి ఆజ్యం పోసినట్లు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 'వక్ఫ్ బిల్లు' తేవటం వల్ల తమ హక్కులను ప్రభుత్వం కాల రాస్తున్నదని, తమ తిండిపై, సాంప్రాదాయాలపై దాడి జరుగుతున్నాదని వక్ఫ్ ఆస్తులపై బోర్డుకు వున్న పరిమిత మైన అధికారాలను కూడ తీసి వేస్తున్నదని నిరసనగా ఉన్నారని, వారి హక్కులపై దాడి ఖండిస్తూ మార్చి 1న నాడు గద్వాలలో "రాజ్యాంగ పరిరక్షణ" - వక్ఫ్ బిల్లు పై పౌర చర్చ సదస్సు" అనేక మంది మేదావులు, మతపెద్దల, పౌరసమాజం ఆధ్వర్యంలో జరిగిందని, ఈ చర్చలో " వక్ఫ్ బిల్లు " సవరణను ప్రభుత్వం విరమిచు కోవాలని విన్నవించారు. జిల్లాలో మత సామరస్యాన్ని కాపాడానికి సభలు, సమావేశాలు నిర్వహించి ఆదర్శవంతమైన జిల్లాగా ఈ జిల్లా రూపు దిద్దాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, అడ్వకేట్ మధుసూదన్, మౌలానా మొహమ్మద్ అబ్బాస్, జమీయత్ - ఉలేమా - హింద్ ప్రెసిడెంట్,అతికూర్ రెహమాన్, మైనారిటీ సబ్ ప్లాన్, ఇస్సాక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కురువ పుల్లయ్య, బీఆర్ఎస్వీ కో-ఆర్డినేటివ్, శంకర ప్రభాకర్ టీపీఎఫ్, ఇక్బాల్, పాలమూరు అధ్యయన వేదిక, వాల్మీకి, బహుజన రాజ్యసమితి, మౌలానా ఖదీర్, మహబూబ్ అలీ, ఆటో చాంద్, రహమతుల్లా, టవర్ మక్బుల్, ఇలియాస్, సాధాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీస్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా రియాజ్ అలీ



**కరీంనగర్, మార్చి 3 (జనంసాక్షి) :** తెలంగాణ మైనార్టిస్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియెషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆదివారం ఉదయం 11.00 గంటలకు విశ్వేశ్వరయ్య భవన్ సమావేశ మందిరం హైదరాబాద్‌లో పర్యవేక్షక ఇంజనీయర్ నీటిపారుదల శాఖ ప్రధాన పోషకుడు (రిటైర్) జీయాఉద్దీన్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టిస్ గజిటెడ్ ఆఫీసర్స్ పలు సమస్యలపై సుధీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం ఎన్నిక నిర్వహించారు.

కరీంనగర్ జిల్లాకు చెందిన యం.డి రియాజ్ అలీ( నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్)ని రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎండీ దస్తగీర్(నీటిపారుదల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్)ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఎంఏ అక్తర్ ఫారుఖీ (రాష్ట్ర సచివాలయం విభాగ అధికారి)ని అదనపు కార్యదర్శిగా, యండి కౌసర్ ఫారుఖీ(వరంగల్ కుడా డివిజనల్ అకౌంట్ ఆఫీసర్)ను ఉపాధ్యక్షుడిగా, డాక్టర్ ఇస్రార్ ఉన్నిసా( హైదరాబాద్ ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్), షేక్ రసూల్ ఇర్ఫాన్ హైదరాబాద్ అసిస్టెంట్ అగ్రికల్చర్ డైరెక్టర్) సహాయ కార్యదర్శుగా, ఎలియట్ రెబిల్సన్(అగ్రికల్చర్ ఆఫీసర్, హైదరాబాద్) కోశాధికారిగా, రేష్మ తబస్సుం (హుస్నాబాద్ ఇరిగేషన్ సబ్ డివిజన్ 4 డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్)ను రాష్ట్ర మహిళ కార్యదర్శిగా, కార్యనిర్వాహక సభ్యులుగా యం డి షాహిద్ అలి తబరేజ్(మెట్‌పల్లి అగ్రికల్చర్ ఆఫీసర్), యండి కలీం ఉద్దీన్ (హైదరాబాద్ ఐ అండ్ పీఆర్ డిప్యూటీ డైరెక్టర్), ఇలియాస్ అహ్మద్ (హైదరాబాద్ డిఎండబ్ల్యూ), యండీ అయుబ్ ఖాన్ (ములుగు ఇరిగేషన్ సీఈ అసిస్టెంట్ ఇంజనీర్)లను ఎన్నుకున్నారు. రియాజ్ అలీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకోవడం పట్ల పలువురు మైనార్టిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం యం.డి రియాజ్ అలి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ మైనార్టి గెజిటెడ్ అఫిసర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తిసుకొవెల్లి పరిష్కరం కోరకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# డోనాల్డ్ ట్రంప్-జెలెన్స్కీ వివాదంపై మీడియా భిన్న ధోరణులు

మాజీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోడిమిర్ జెలెన్స్కీ మధ్య తాజాగా తలెత్తిన వాగ్వాదం అట్లాంటిక్ మహాసముద్రం ఇరువైపులా మీడియా దృష్టిని ఆకర్షించింది. ఈ సంఘటన అంతర్జాతీయ రాజకీయాల సంక్లిష్ట తను మాత్రమే కాకుండా, అమెరికా, యూరప్ మీడియాలో భిన్నంగా వ్యక్తమవుతున్న అభిప్రాయాలు కూడా నెట్ లో హల్ చల్ చేస్తున్నాయి.

అమెరికాలో ప్రధాన పత్రికలు, మీడియా ఛానెల్స్ ఈ వివాదంపై విస్తృతంగా చర్చించాయి. 'న్యూయార్క్ టైమ్స్' ట్రంప్ విధానాన్ని "వ్యాపారపరమైన దౌత్యం"గా అభివర్ణిస్తూ, సంప్రదాయ మైత్రి సంబంధాలను ఇది దెబ్బ తీస్తుందని విమర్శించింది. 'వాషింగ్టన్ పోస్ట్ ' మాత్రం ట్రంప్ వైఖరిని అతని "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి నిదర్శనంగా పేర్కొంది. ఇది అంతర్జాతీయ సహకారాన్ని పక్కన పెట్టే విధంగా ఉన్నట్లు విశ్లేషించింది. 'సీఎన్ఎన్,' 'ఎంఎస్ఎన్బీసీ' వంటి టెలివిజన్ చానెల్స్ ఈ సంఘటన ను శాస్త్ర విశ్లేషణ చేస్తూ, ట్రంప్ వ్యూహాత్మకంగా వ్యవహ రించాడా ? లేక అది తడబాటు గానా? అనే ప్రశ్నలను లేవనెత్తాయి. మరోవైపు, యూరప్ మీడియా ఈ వివాదాన్ని విభిన్నంగా చూడటాన్ని గమనించవచ్చు. 'బీబీసీ' జెలెన్స్కీ ధైర్యాన్ని, సాహసాన్ని పొగిడాయి. 'అగ్రరాజ్యం అమెరికాకు' అంతర్జాతీయ మీడియా ముందు ధైర్యంగా బుద్ధి చెప్పిన సాహసిగా ఆకాశానికి ఎత్తాయి. చిన్న దేశం అయినప్పటికీ ఉక్రెయిన్ "సార్వభౌమత్వం కోసం జాలిన్ స్కీం చేసిన పోరాటం" గా , 'ఆత్మాభిమానం' కలిగిన నేతగా అభివర్ణించాయి. అతను అమెరికా ఒత్తిడికి తలొగ్గకుండా ధైర్యంగా 'ఎదిరించి నిలబడిన' తీరు ప్రశంసనీయమని పేర్కొంది. జర్మనీలోని డెర్ స్పీగెల్ ఈ సంఘటనను యూరోప్ భద్రతా దృష్టి కోణంలో పరిశీలిస్తూ, ఉక్రెయిన్ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం యూరప్ ఖండంలో స్థిరత్వానికి కీలకమని అభిప్రాయపడింది. ఫ్రాన్స్‌లోని 'లె మాండ్ ' జెలెన్స్కీ ధైర్యాన్ని ప్రశంసిస్తూ, ఇది అంతర్జాతీయ రాజకీయాల్లో నేర్పుతో కూడిన మార్పుకు సంకేతమని పేర్కొంది.

ఈ వివాదంలో ఎవరి తప్పు అనేది ఇంకా ఎటూ తేల్చుకోలేక పోతున్న వివాదాస్పదమే అంటున్నాయి. విమర్శకులు ట్రంప్ అమెరికా వ్యాపార ప్రయోనాలకు అధిక ప్రాధాన్యత,తన దేశ స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడంగా కొందరు అభిప్రాయపడుతున్నారు, మరికొందరు దీర్ఘకాల మైత్రి సంబంధాలను దెబ్బతీసేలా ఉందని తర్కిస్తున్నారు. అంతర్జాతీయ విధానాల్లో ఈ తరహా "ఒత్తిడి విధానం" అపాయాన్ని పెంచుతుందని చెబుతున్నారు. అయితే, ట్రంప్ అనుచరులు మాత్రం ఇది సూటిగా అమెరికా ప్రయోజనాలను ప్రోత్సహించే విధానమేనని సమర్థిస్తున్నారు. దేశ ప్రయోజనాలను మొదటి స్థానంలో ఉంచడంలో తప్పేమిటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

ఇదే సమయంలో, జెలెన్స్కీ ప్రతిస్పందనను ఎక్కువ మంది జాతీయ సార్వభౌమత్వానికి మద్దతుగా చూస్తున్నారు. అతను తలొగ్గకపోవడం ద్వారా, ఉక్రెయిన్ అంతర్జాతీయ రాజకీయాల్లో మరొకరి చేతిలో పావుగా, కీలుబొమ్మగా మారబోదని స్పష్టంగా సంకేతమిచ్చాడు.అని అంటున్నారు .అయితే, ఇంకొందరు విశ్లేషకులు దీని ప్రతికూల ప్రభావాలను కూడా గుర్తు చేస్తున్నారు. అమెరికాతో మంచి సంబంధాలను కోల్పోతే, ఉక్రెయిన్‌కు తగిన మద్దతు లభించడంలో ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, "పేదవాని కోపం పెదవికి చేటు" అని మరి కొందరు భావిస్తున్నారు. మొత్తానికి విషయం గందరగోళంగా తయారైంది.

ఈ రాజకీయ పోరులో పరువు పోయింది ఎవరికంటే, అది దృక్పథంపై ఆధారపడి ఉంటుంది. ట్రంప్ ఒత్తిడిని తట్టుకుని జెలెన్స్కీ తిరస్కరించడంతో, ఇది అమెరికా ప్రభావానికి ఎదురుదెబ్బగా పరిగణించొచ్చు. అయితే, ఇది ప్రపంచ రాజకీయాల్లో మారుతున్న శక్తి సమీకరణాలను కూడా వెల్లడిస్తోంది. మరోవైపు, జెలెన్స్కీ వైఖరి వల్ల ఉక్రెయిన్ మిత్రదేశాల మద్దతు కోల్పోతుందా? అన్న అనుమానం కూడా ఉందనే చెప్పాలి.

ఈ వివాదం ఆధునిక అంతర్జాతీయ సంబంధాల్లో ఉన్న మార్పులను ప్రతిబింబిస్తుంది. సంప్రదాయ రాజకీయ శక్తి కేంద్రాలు, కొత్తగా ఎదుగుతున్న స్వతంత్ర దేశాల మధ్య సవాళ్లు, ఉద్వేగాలు ఇందులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రాజకీయ ప్రతిష్టంభన ఎలా పరిష్కారమవుతుందో వేచి చూడాల్సి ఉంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# సింగరేణి వ్యాపార విస్తరణలో ముందడుగు



తెలంగాణ ప్రభుత్వం చొరవతో సింగరేణి వ్యాపార విస్తరనకు గొప్ప ముందడుగు పడింది. రాజస్థాన్ విద్యుత్ శాఖతో 3100 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టులపై సింగరేణి చరిత్రాత్మక ఒప్పందంకు శ్రీకారం అయ్యింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఎంఓయు పూర్తి అయ్యింది. రాజస్థాన్ చేరుకుని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌లు ఇందులో పాల్గొన్నారు.

సోమవారం మధ్యాహ్నం రాజస్థాన్‌లో ఎంఓయు జరిగింది. రాజస్థాన్ విద్యుత్ శాఖ అనుబంధ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు అయ్యింది. జాయింట్ వెంచర్ కంపెనీతో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్, రాజస్థాన్ లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పాదనకు ఒప్పందం చేసుకున్నారు. మొత్తం వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26% రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్‌కు వాటా ఉంటుంది. దీనితో సింగరేణికి ఆర్థిక పరిపుష్టి ఏర్పడనున్నది.

తొలిసారిగా ఇతర రాష్ట్రాల్లో అతి పెద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు లభించినట్లు అయ్యింది , అంటే అతిశయోక్తి కాదు సింగరేణి జాతీయస్థాయిలో ఇప్పటికే ఉత్పత్తి ఉత్పాదకతలో రక్షణలో పర్యావరణ పరిరక్షణలో నంబర్ వన్ గా కొనసాగుతున్నది సింగరేణికి సీఎండీగా ఐఆర్ఎస్ అధికారి ఎన్ బల రామ్ వచ్చిన నాటి నుంచి సంస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి అభివృద్ధి పదంలో దూసుకుని పోతుంది దీనికి తోడు సింగరేణి ఇన్చార్జిగా ఉన్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ సంస్థ పురోభివృద్ధికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటున్నారు కార్మికుల సంక్షేమం కూడా ఇందులో ముడిపడి ఉంటుంది నేరుగా కార్మికులతో సత్సంబంధాలను వారు పని చేసే పని స్థలాల వరకు వెళ్లి వారి సాధక బాధలను తెలుసుకోవడంలో సీఎం డి బలరాం ఎంతో కృషి చేస్తున్నారు ఆయన గతం కన్నా భిన్నంగా పనిచేస్తున్నారు, సంస్థ కోసం అంకితమై, అంకితభావంతో, చిత్తశుద్ధి తో పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను కార్మికులను గుర్తించి మరి గౌరవించడం జరుగుతుంది. వారికి అవసరం ఉన్న చోట ఖాళీలలో పదోన్నతులు కూడా కల్పించడం జరుగుతుంది.

సింగరేణిలో ఒక విధంగా చెప్పాలంటే ఇప్పుడు ఇది ఒక స్వర్ణ యుగంగా భావించవచ్చు రాజకీయ జోక్యం అంటే జోక్యాన్ని తగ్గించుకోవాల్సింది అధికార పార్టీ మాత్రమే సింగరేణి ఒక అటానమస్ ప్రభుత్వ రంగ సంస్థ దేశంలో మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ ల సింగరేణికి పేరు ఉన్నది సింగరేణి సౌత్ ఇండియా కు మొత్తం బొగ్గు సరఫరా చేస్తూ అప్పటి నుంచి ఏడు రాష్ట్రాలకు వెలుగును అందిస్తున్నది అటు ఢిల్లీలోని ఇతర నోయిడా లాంటి ప్రాంతాలకు కూడా సింగరేణి బొగ్గు సరఫరా చేస్తున్నది సింగరేణిలో కార్మిక వర్గం ప్రస్తుత యాజమాన్యంతో ఎంతో సంతృప్తికరంగా సంతోషంగా ఉంది సంవత్సరానికి దాదాపు పది మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే నైనీ గనిని త్వరలో ప్రారంభించి బొగ్గు సరఫరా కోసం ఒప్పందాలు కూడా చేసుకుంటున్న సింగరేణి సంస్థ పురోభివృద్ధితో దూసుకుని పోవడం జరుగుతుంది సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సంస్థలో మరింత పక్కడ్బంది బందీగా పొదుపు చర్యలను చేపట్టాలి. రాజకీయ జోక్యం ను పరిమితం చేయాలి ! సింగరేణి యాజమాన్యం కు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ నివ్వాలి !

# జెలెన్స్కికి పెరుగుతున్న ప్రపంచ దేశాల మద్దతు !

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి కి యూరోప్ మద్దతు ఇస్తున్నది.నీవు ఒంటరి కాదని దాదాపు 14 దేశాల అధినేతలు లండన్ కేంద్రంగా జెలెన్స్కి తో మాట్లాడారు. మరో వైపు అమెరికా కు గట్టి జవాబు ఇచ్చాడని జెలెన్స్కీ ని హీరో చేసేశారు.రష్యా అధ్యక్షుడు పుతిన్ మరో వైపు కారాలు, మిర్యాలు నూరుతున్నారు. వాస్తవానికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో న్యాయమైన విషయాల మీద జెలెన్స్కి వాదనకు దిగడం ను యూరోప్ సమర్థించింది.

**ట్రంప్ హుకుం విధానం మీద యూరోప్ అసంతృప్తి!**

ప్రతీ ఒక్కరి మీద ట్రంప్ హుఖుం చెలాయించే విధానం ను యూరోప్ దేశాలు,మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.ట్రంప్ వర్సెస్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్ కి మధ్యన వాగ్వివాద చర్చ ప్రపంచమంతా చూసింది. ప్రెస్ కాన్ఫరెన్స్ లో జరిగిన ఈ వాగ్వివాదం ఎటు దారితీస్తుందో అని ప్రపంచ దేశాలన్నీ ఆందోళనగా ఎదురుచూస్తున్నాయి. జెలెన్స్కి మంచి పని చేశారని అమెరికా నియంతృత్వం అంటే గిట్టని వారు అంటుండగా, జెలెన్స్కి క్షమాపణ చెప్పాలనే వారు కూడా ఉన్నారు.

**యుద్ధం ఆగుతుందా!**

రష్యా- ఉక్రెయిన్ మధ్యన జరుగుతున్న యుద్ధం కు ఫుల్ స్టాప్ పెట్టడం కోసం ఈ చర్చ జరిగింది. ఇందులో డోనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ లోని ఖనిజాలపై అమెరికాకు హక్కు కలిగే విధంగా ఒప్పందం చేసుకోవడానికి ఇద్దరు సిద్ధమయ్యారు. అయితే ఇప్పటికే రష్యా 20 శాతం ఉక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించుకోవడం జరిగింది. ఇప్పుడు అమెరికా కూడా అదే పని కోసం ఒప్పందం ద్వారా చేసుకునే పరిస్థితి వచ్చింది. ఉక్రెయిన్ లో ఖనిజాల మీద రష్యా, అమెరికా కన్ను ఉన్నది.సమయం దొరికింది కదా అని ఇలా ఒప్పందం చేసుకునే అవకాశం అమెరికా కు లభించింది.దీంతో జలెన్స్ కి ఎలాంటి ఒప్పందంపై సంతకం చేయకుండానే మధ్యలోనే వాగ్వివాదంతో లేచి వెళ్లిపోయారు. జెలెన్స్ కి వైఖరి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందని డోనాల్డ్ ట్రంప్ ఓపెన్ గా మాట్లాడారు. రష్యా యుద్ధ విరమణకు సిద్ధం కాగా ,జెలిన్స్కి అందుకు విధించిన షరతులను ఒప్పుకోవడానికి సిద్ధమై ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నాడు, అని ట్రంప్ పేర్కొంటున్నారు. ఇక్కడ జలెన్స్కి మాట్లాడుతూ తాను దేశ రక్షణ కోసం ఉన్నానని, మూడేళ్ల నుంచి యుద్ధం కూడా అందుకే జరుగుతుందని పేర్కొన్నాడు. ట్రంప్ మాట్లాడుతూ యుద్ధం కోసం తాము ఉక్రెయిన్ కు ఎంతో సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆ విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు. అసలు నీవు మమ్మల్ని డిక్టేట్ చేసే పరిస్థితిలో లేవని, ఆయన జలెన్స్కిని తీసిపారేసినట్లు మాట్లాడడం జరిగింది.

**దేశం ఆత్మ గౌరవంను తాకట్టు పెట్టలేక!**

మొత్తానికి ఇద్దరి మధ్య ఎక్కడ కూడా తన దేశ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా జలెన్సుకి ట్రంప్‌తో మాట్లాడలేదు. ఆ మేరకు జిలెన్స్ కి వాదన కొంత న్యాయంగానే కనిపించింది. మూడేళ్ల పార్టీ యుద్ధం చేసిందే తమని తాము కాపాడుకోవడానికి అనే పద్ధతిలో జలెన్స్ కి మాట్లాడినట్టు స్పష్టంగా కనిపించింది. ఏది జరుగుతే అదే జరిగిందనే విధంగా జలెన్సుకి కనబడ్డారు. అయితే తన అహం దెబ్బతింటుంది అనే విధంగా ట్రంప్ మాట్లాడారు. ఇప్పటికే నీవు చేయబట్టి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని యుద్ధం కొనసాగించేది లేదని నీ వైఖరి మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని ట్రంపు చాలా స్పష్టంగా కోపంగా జలెన్సుకి వైపు చూసి మాట్లాడినప్పటికీ ఖనిజాల ఒప్పందంపై ఎలాంటి సంతకం చేయకుండానే ఉక్రెయిన్ అధ్యక్షుడు జేలన్స్ కి లేచి వెళ్లడం కనిపించింది. మొత్తానికి దీని తర్వాత ప్రపంచంలో పరిణామాలు ఎలా ఉంటాయో అంత చిక్కని పరిస్థితి ఉంది, జెలన్స్ కి వాదన వైఖరి ఒకరకంగా దేశ పౌరుల గౌరవాన్ని కాపాడే విధంగా చాలా స్పష్టంగా కనిపించింది.

**దమ్మున్న నేత జలెన్స్కి!**

నిజానికి ఒక ధైర్యవంతుడైన నాయకుడు జెలెన్స్కి కూడా తన దేశం దేశంలోని ఖనిజాలను కాపాడుకోవడానికి ఆయన చేస్తున్న కృషి ట్రంప్ తో చర్చలలో చాలా స్పష్టంగా కనిపించింది. జెలెన్స్కి ట్రంప్ పరస్పరం అవమానించినట్లు చెప్పుకున్నారు.చాలా సామాన్య దుస్తుల్లో వచ్చిన జెలెన్స్కి దుస్తుల పైన కూడా ట్రంప్ కామెంట్ చేయడం కనిపించింది ! ఇదీ ఇలా ఉండగా జెలేన్స్కి , ట్రంప్ లతో మంచిదోస్తానా ఉన్నమన భారత ప్రధాని నరేంద్ర మోడీజీ మాట్లాడి సయోధ్య కుదుర్చి యుద్ధ విరమణ చేసే అవకాశం ఉంటుందని కొందరు ప్రముఖులు అంటున్నారు ! మోడీజీ ఇంకా ఏమి మాట్లా డ లేదు! మోడీజీకి మన్కిబాత్ కౌన్ జానేగా? ఒకసారి ఇదే యుద్ధం ను ఉక్రెయిన్ నుంచి మన భారత్ విద్యార్థులను రప్పించడం కోసం మోడీజీ యుద్ధం ను కొన్ని గంటలు ఆపిపించారు అనే మాటలు బీజేపీ ప్రముఖ నేతల వినిపించాయి! తర్వాత అది వట్టిదే అని అధికారిక ప్రకటన వచ్చింది!

ఎండి మునీర్
సీనియర్ జర్నలిస్టు, విశ్లేషకులు
9951 865 223



## అనాది బంధం

మాది పల్లెటూరు
ఇంటికి ఆనుకునే ఐదెకరాల తోట
అది జామ తోట-
రంగుల రంగురంగుల
రామచిలుకలకి
నిలయమైంది
స్థావరమైంది-
కోళ్ళు కొక్కొరకో తోనే
కాకులు కావు కావు తోనే
మేం నిద్ర లేవం
రామచిలుకల కిలకిలరావాల
కీర్తనలతోనే లేవడం
ఒక్కోసారి కోపం వచ్చినా
చాలా సార్లు ఆనందపడ్డాం -
సంబరపడ్డాం-
తెలుగు భాష ఇంగ్లీషు భాష లాగా
అమ్మ పక్షి భాష వుంటుందా ?
నేర్చుకోవాలనేది
మేం
సరదాగా ఇంటిల్లిపాది
తోటలోకి వెళ్ళగానే మారాం
చేసేవి గారాలు పోయేవి
హొయలు హొయలుగా సాగేవి
వరుసగా జారిపడే మేఘపు
తునకలకి
మేమంతా రేకుల షెడ్డు వేసాం
కృతజ్ఞతలకి సాక్ష్యంగా
నాన్న భుజం చేరి చక్కిలిగింతలు
పెటాయి
తులాభారమైన శిబిని గుర్తుకు
తెచ్చుకున్నాయి

కోటం చంద్రశేఖర్
9492043348

## మెట్రో మధురిమ

మెట్రో రైలు పరుగులు తీయగా!
హృదయం సేదతీరెను, హాయిగా!!
సమయం చెదరని సౌకర్య ప్రయాణం!
శాంతి,సుఖాలు నడిచే
మెట్రో రైలుమార్గం ప్రయాణం!!
చల్లని గాలి చెంత వాలగా!
చింతలు దూరంగా పారిపోవగా!!
గమ్యానికి సునాయాస మార్గం!
మెట్రో రైలు మార్గం!!
నాగస్వరం కవిత స్వరాన్ని ఉదుకుంటూ!
సాహితీ గంధం విరజిమ్మగా!!
ప్రముఖ సాహితీ కోవిదుడు!
కోయి కోటేశ్వరరావు కవిత తన్మయం!!
సాహితీ సమన్మయ్యం సహకారంతో!
కాలం కరిగింది కవితలా సాగింది!!
నగరాల మధ్య నాగస్వరం ధ్వని!
మనుధర్మ ని ధ్వంసం చేసింది!!
నగరలమధ్య దూరనే దగ్గర చేసింది!
మనుషుల మధ్య వివక్షను దూరం చేసింది!!
మధురమైన మెట్రో ప్రయాణం!!!

పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

# నిషేధ, నిర్బంధాలలో మూలవాసి బచావో మంచ్



మూలవాసి బచావో మంచ్ 2021లో బస్తర్‌లో సైనికీకరణకు వ్యతిరేకిస్తున్న ఆదివాసీ సంఘాలన్ని కలిసి సుమారు 30 ప్రజా ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదివాసీలు బస్తర్ వేదికగా మూలవాసీ బచావో మంచ్‌ను ఏర్పరచుకున్నారు. ఈ సంస్థను అక్టోబర్ 30, 2024న చత్తీస్ఘడ్ స్పెషల్ పబ్లిక్ భద్రతా చట్టం 2005లోని సెక్షన్ 3 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మూలవాసి బచావో మంచ్‌ను ఒక సంవత్సరం కాలం పాటు చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించి నిషేదించింది. ఈ నిషేదించి నాలుగు నెలల కాలం అవుతున్నప్పటికి ఆ సంస్థ నుంచి ఎటువంటి ఉద్యమం కాని, పోరాటం కాని ఆందోళన కాని ఎక్కడ కూడా చట్టవిరుద్ధంగా జరగలేదు. కానీ 27 ఫిబ్రవరి 2025న దంతెవాడలో వైద్య చికిత్స తీసుకుంటున్న మూలవాసీ బచావో మంచ్ అధ్యక్షుడు రఘుమిడియామిని చత్తీస్ఘడ్ పోలీసులతోపాటు ఎన్ఐఎ పోలీసులు కలిపి అరెస్టు చేయడం జరిగింది. దీన్ని పౌరహక్కుల సంఘంగా మరియు ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయం సంస్థ సిడిఆర్ఒగా కూడా మేము ఖండిస్తున్నాం. నిషేదం ప్రకటించిన రోజు నుంచే ఆ నిషేదం చట్ట విరుద్ధమని అప్రజాస్వామ్యమని ప్రజలందరికీ తెలిసేలా మేము ప్రభుత్వాలను నిలదీస్తూ ప్రకటన చేసాం. కాని ప్రభుత్వాల్లో ప్రజాస్వామ్యమనే అంశం తమది కాదనే అంశంగా మారిపోయింది.

ఆదివాసీల పోరాటాలు తరతరాలుగా వందల ఏళ్ళుగా సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ వస్తున్నాయి. రెండువందల ఏండ్లు పరిపాలించిన బ్రిటీష్ సామ్రాజ్యంలో కూడా ఆదివాసుల పోరాటాలు కొనసాగాయి. అనేక విజయాలు కూడా సాధించారు. బ్రిటీష్ వాళ్ళు వెళ్ళాక నిజాం రాజ్యానికి వ్యతిరేకంగా కొమరం బీం జరిపిన పోరాటం మనందరికి తెలిసిందే. అయినప్పటికి ఆదివాసీల హక్కును వాళ్ళ జీవన విధానం, వాళ్ళ సంస్కృతి ఒక ప్రత్యేకతను సందరించుకొని కొనసాగుతూనే ఉన్నాయి. కానీ వారిపై ప్రభుత్వ దోపిడీ అణచివేత పోలీసులు ఫారెస్ట్ అధికారులు జాతి అజమాయిషీలతో కొనసాగుతూనే ఉంది. ఇటువంటి స్థితిలో 1980లో విప్లవోద్యమం దండకారణ్యంలోకి ప్రవేశించిన తరువాత ఒక 20 ఏళ్ళ పాటు వారి జీవనంలో వాల్ల పోరాటంలో భాగమైనందున వాళ్ళు వాళ్ళ జీవితంలో ఒక గుణాత్మకమైన మార్పు కోసం ఆదివాసీ పోరాటాలు బలంగా కొనసాగుతూ వస్తున్నాయి. 1990 దశకంలో అడవిలో ఉన్న ఖనిజాలపై కన్నేసిన కార్పొరేట్ రంగం ఆదివాసీలను అంతమొందించడానకి అణచివేయడానికి అనేక రకాల మిలిట్రీ ఆపరేషన్లతో ఆదివాసుల జన జీవితాలను పూర్తిగా ఆందోళనకు గురి చేయడమే కాక ఇప్పటికే వేల సంఖ్యలో అతి కిరాతకంగా హత్య చేసింది కూడా. ఇటువంటి స్థితిలో ఆదివాసీ ఉద్యమాలకు మావోయిస్టులు మద్దతిస్తున్నారనే నెపంతో ఆపరేషన్ కగార్ 2024 పేరుతో వందలాది మిలిట్రీ క్యాంపులను లక్షలాది పోలీసు బలగాలతో ఆదివాసీలను 2005 సల్వాజుడుంకు మించిన 2009 గ్రీన్ హంట్‌కు మించిన సాయుధ మిలిట్రీల వేటను అత్యంత కిరాతకంగా కొనసాగిస్తూ ఇప్పటికే 300లకు పైగా ఆదివాసీలను చంపేసింది. ఇటువంటి స్థితిలోనే 2021లో మిలిట్రీ క్యాంపులకు వ్యతిరేకంగా సిలింగేర్‌లో కొనసాగిన ఆదివాసీల ఆందోళన ఒక సంస్థ రూపం తీసుకోవడంలో భాగంగానే మూలవాసీ బచావో మంచ్ ఏర్పడింది. ఆ నాటి నుండి ఈనాటి వరకు ఇప్పటి వరకు గాంధేయ ప్రజాస్వామిక పోరాటమే కానసాగిస్తుంది. 2021లో క్యాంపులకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజాస్వామిక ఆందోళనపై పోలీసులే కాల్పులు జరిపి గర్భిణితో పాటు నలుగురు ఆదివాసీలను హత్యచేశారు. ఇప్పటివరకు ఆ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదుకాలేదు, బాధితులకు నష్టపరి హారం అందలేదు. ఈ విషయం 2023లో ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ బాంబుల అంశంపై నిజనిర్ధారణకు బయల్దేరిన అంశంలో చత్తీస్ఘడ్‌లో ప్రముఖ సామాజిక వేత్త బేలా బాటియాతో పాటు సిడిఆర్ఒ నాయకత్వం సుక్మా ఎస్పితో చర్చించినప్పుడు ఇప్పటివరకు బాధితులకు న్యాయం జరగలేదనే విషయం బహిర్గతమైంది. ఇటువంటి స్థితిలో ఆదివాసీ పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి.

అందులో భాగంగానే ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్‌కౌంటర్ల విషయమై, ఆదివాసీలపై దాడుల విషయమై మూలవాసీ బచావో మంచ్‌కు చెందిన రఘుమిడియాను సోడిబీమాలు హైదరాబాదులో ఉన్నటువంటి ప్రధాన పత్రిక సంపాదకులతో మాట్లాడి తమ బాధలను వెల్లిబుచ్చారు. ఎంత మీడియా సహకరించలేని పరిస్థితిలో ఉన్నప్పటికి కొన్ని పత్రికలు ఆదివాసీల బాధలను వారిపై కొనసాగుతున్న రాజ్యహింసను ప్రముఖంగా ప్రచురించాయి. దాని విషయం కూడా చతీస్ఘడ్ ప్రభుత్వం పోలీసులు మూలవాసి బచావో మంచ్ నాయకులపై తీవ్రస్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎన్‌కౌంటర్‌లో చంపేస్తామని, ఎప్పటికీ బయటకు రాకుండా జైల్లోనే నిర్బంధించి ఉంచుతామని డైరెక్ట్‌గా బెదిరిస్తున్నారు. ఆదివాసులందరూ మావోయిస్టులంటూ దుర్మార్గమైన ప్రచారం ఒక వైపు చేస్తున్నది ప్రభుత్వం. మరొక వైపు ఆదివాసీల హక్కుల కోసం వారి అణచివేతకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ పేరుతో మాట్లాడుతున్నందుకు వారి హత్యలను ప్రశ్నిస్తున్నందుకు అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధిస్తున్నది ప్రభుత్వం. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దు, వాళ్ళుకూడా ప్రశ్నించవద్దా? మరి వారి జీవనోపాధి హక్కుల గురించి ఎవరు బాధ్యత తీసుకుంటారు. ఇదే విధంగా సోనిసూరి అనే ఆదివాసీ హక్కుల కార్యకర్త గత రెండు దశాబ్దాలుగా ఆదివాసీల పక్షాన నిలబడ్డందుకు ఆమెపై అమలుకాని హింస లేదంటే ఆశ్చర్యపోనవసరం లేదు.ఆ మె జైలు నిర్బంధంలో ఉన్నప్పుడే భర్త చనిపోతే ఆఖరి చూపుకు కూడా నోచుకోలేని నిర్బంధాన్ని అమలు చేసింది. నేడు కూడా ఆదివాసీ యువత తమ హక్కుల కోసం మూలవాసీ బచావో మంచ్ పేరుతో మిలిట్రీ క్యాంపులక వ్యతిరేకంగా దీర్ఘకాలంగా ఉద్యమించినప్పటికి వారిపై అణచివేతే తప్ప వారికి న్యాయం అందడం లేదు. దీన్ని ప్రజలుగా ప్రజాసంఘాలుగా మనందరం మాట్లాడాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా సర్జు టేకం అనే ఒక నాయకున్ని 2, ఏప్రిల్ 2024న అరెస్టు చేసిఅ తనిపై కూడా ఉపా, చత్తీస్ఘడ్ ప్రత్యేక పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ను నమోదు చేసింది. అంతేగాక ఈ మధ్యకాలంలోనే 8, నవంబర్ 2024న మూలవాసీ బచావో మంచ్ సభ్యులను, అర్జున్‌సోని, యుయా హెమ్లా, నాగేష్ బన్సే, జోగా మిడియం, గిల్లు కాటం, బీమా కుంజంలను అరెస్టు చేసి జైలుకు పంపింది. ఒకవైపు ఇటువంటి నిర్బంధకాండ కొనసాగిస్తూనే 27 ఫిబ్రవరి 2025న రఘు, గజేంద్ర లక్ష్మణ్‌లను దంతెవాడలో అరెస్టు చేసింది.

మూలవాసీ బచావో మంచ్‌పై నిర్బంధంలో భాగంగానే ఆసంస్థకు చెందిన ఉపాధ్యక్షురాలు సునీత పొట్టేంను కూడా జూన్ 3, 2024 నాడు ఆమె ఉన్నత విద్యను అభ్యసిస్తున్న రాయపూర్‌లో అరెస్టు చేసి అక్రమ కేసులు నమోదు చేసింది. అరెస్టు అయ్యేటప్పుడు ఒక కేసు ఉంటే నేడు 12 కేసులుగా మారిపోయాయి.

మూలవాసీ బచావో మంచ్‌పై నిషేదం విధించడం, నాయకత్వంపై ఉపా, చత్తీస్ఘడ్ ప్రత్యేక పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ను నమోదు చేయడం, ఒక నిత్యకృత్యంగా మారిపోయి ఆదివాసుల పక్షాన ప్రశ్నించే గొంతుక లేకుండా చేయడమనేది ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్బంధపరాకాష్టగా మనందరం గుర్తించాల్సి ఉంది. ఒకవైపు మావోయిస్టు చేతిలో ఆయుధం ఉందని వారిని పట్టుకొని ఎంతకిరాతకంగా అమానవీయంగా చంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటిస్తే ఎటువంటి నేరం లేని స్థితిని సమాజం నుండి ప్రభుత్వం ఒప్పుదలగా తెచ్చుకుంటున్నది. ఇది ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాలే హత్య చేపించి ఎన్‌కౌంటర్‌గా మార్చడం ప్రజాస్వామ్య పద్ధతికే పూర్తి విరుద్ధమనే సత్యాన్ని మరచిన ప్రజలు ప్రభుత్వాల మాయలోపడి మావోయిస్టుల హత్యలను కూడా ప్రశ్నించకుండా నిశ్శబ్ధంగా ఉంటున్నారు. దీన్ని పౌరహక్కుల సంఘం గత 50 ఏళ్ళుగా ప్రశ్నిస్తూనే ఉంది, ప్రజలు కూడా ప్రశ్నించాలని చెబుతూ ఉంది. ఇప్పటికీ ఈ ఎన్‌కౌంటర్ పేరుత హత్యాకాండలు మావోయిస్టులను దాటి దొంగల వరకు, రేపిస్టులవరకు వచింది. నచ్చని, అవరోధంగా ఉన్న రాజకీయ నాయకుల వరకు వచ్చింది. ఎన్‌కౌంటర్ అంటే ప్రభుత్వం పోలీసులచే హత్య చేయించి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించడాన్ని మనందర ప్రశ్నించకపోతే అది ఇప్పుడు మధ్యభారతంలోని ఆదివాసీ సమాజాన్ని పూర్తిగా నిర్మూలించే స్థాయికి చేరిపోయింది. ఒకవైపు కేంద్ర హోంశాఖ మంత్రి మావోయిస్టు ఉద్యమాన్ని 31 మార్చి 2026 వరకు నిర్మూలిస్తానని ప్రకటిస్తున్నాడు. కానీ ఈ ఉద్యమం 50 ఏళ్లకు పైగా అనేక రాష్ట్రాలలో, ప్రాంతాలలో కొనసాగుతూ వస్తుంది. చివరికి పార్లమెంటులోనే ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అర్బన్ నక్సల్‌గా ప్రధాన మంత్రి మోడీ ప్రకటించిన స్థితిలో నక్సలైట్లు అడవిని దాటి పార్లమెంటులో కూడా ప్రవేవించినట్లుగా ప్రభుత్వాలే ప్రకటిస్తున్నాయి. ఒక వైపు ఇలా చేస్తూనే వేలాది కోట్ల ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడం కోసం ఆదివాసీ ఉద్యమాలను నిశ్శబ్ధం చేయడం కోసం మూలవాసీ బచావో మంచ్ లాంటి ప్రజాస్వామిక గాంధేయ ఆచరణ కలిగిన సంస్థను నిషేదించడం నాయకత్వాన్ని జైళ్ళ పాలు చేయడం ఆదివాసీల సమస్యలను ఎవరు పరిష్కరిస్తారు ఏ విధంగా ప్రకటిస్తారో తెలియని ఒక గందరగోళ స్థితిన ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి.ఈ స్థితిలో ఇప్పటికే 6 నెలల మంగ్లీ సోడితో ప్రారంభమైన ఎన్‌కౌంటర్ హత్యాకాండ ఏప్రిల్‌లో 12 ఏండ్ల కమ్లీని అమానవీయంగా అత్యాచారం చేసి హత్య చేస్తే కన్నతల్లికూడా శవాన్ని గుర్తించలేక పోయింది. ఇటువంటి దారుణ స్థితిలో ఆదివాసుల ప్రశ్నించే గొంతుక మూలవాసీ బచావో మంచ్‌పై నిషేదం విధించి, రఘు లాంటి వాళ్ళను అరెస్టు చస్తే వాళ్ళు ఏ విధమైన పోరాటాన్ని ఎంచుకోవాలో తెలియని స్థితిలో ప్రజాస్వామ్యవాదులుగా, ప్రజలుగా బుద్ధిజీవులుగా వారి పక్షాన నలబడి మనందరం గొంతెత్తాల్సిన అవసరం ఉందని గుర్తించి మద్దతు ఇవ్వాలని పౌరహక్కుల సంఘంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి, పౌరహక్కుల సంఘం

# వైస్ ప్రిన్సిపల్ వేధింపులతో టెన్త్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- మొదటి అంతస్తు నుంచి దూకిన విద్యార్థిని
- విరిగిన కాలు గుట్టుచప్పుడు కాకుండా ఆసుపత్రికి తరలింపు
- గురుకులం ముందు విద్యార్థిని తల్లిదండ్రుల ఆందోళన
- బ్యాడ్ క్యారెక్టర్ విద్యార్థిని అంటూ ఎగతాళి
- స్పీకర్ విద్యార్థికి ఫోన్ లో పరామర్శ వైస్
- ప్రిన్సిపల్‌పై చర్యకు కలెక్టర్‌కు ఆదేశం
- మానసికంగా చిత్రవధ చేశారు
- విద్యార్థిని తబిత ఆవేదన





**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి) :** పరీక్షలు వచ్చేస్తున్నాయి.. విద్యార్థులంతా లక్ష్యాన్ని అధిగమించాలని ఉన్నత స్థాయి అధికారులంతా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మనోధైర్యాన్ని అందిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం కిందిస్థాయి ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల కర్కశంగా ప్రవర్తించి వారిని ఎగతాళి చేస్తూ వేధింపులకు గురి చేశారు. భవిష్యత్తు లేదు బ్యాడ్ క్యారెక్టర్ అంటూ ముద్ర వేయడంతో ఒక విద్యార్థిని గురుకులం మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లాలో జరిగింది. మర్పల్లి మండలం కొత్ర్ పూర్ చెందిన ముక్క గళ్ళ తబిత పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కొత్త గడి లోని మొదటి అంతస్తు భవనం నుంచి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్రవంతి వేధింపుల వల్ల తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధ్యత విద్యార్థి తబిత మీడియాకు తెలియజేసింది. గురుకులం వైస్ ప్రిన్సిపల్ స్రవంతి సూటి పోటీ మాటలతో వేధించడమే కాకుండా బ్యాడ్ క్యారెక్టర్ గర్ల్ అంటూ సంబోధిస్తూ క్లాస్ రూమ్ లో తోటి విద్యార్థుల ముందు ఎగతాళి చేస్తూ వేధింపులకు గురి చేసినట్లు తెలియజేసింది. కాలకృత్యాలు మూత్ర విసర్జన కోసం క్లాస్ రూమ్ నుంచి బయటకు వెళితే బ్యాడ్ గర్ల్ బయట తిరగడం తప్ప దేనికి పనికి రాదని క్లాస్ రూమ్ లో అవమానించినట్లు తెలియజేసింది. ఈ విషయమై తమ తల్లిదండ్రులకు తెలియజేస్తానని చెప్పడంతో ఆగ్రహంతో చెప్పుకో మీ తల్లిదండ్రులు వచ్చి గొడవ చేస్తే చితకబాది జైలుకు వెళ్తానని మండిపడినట్లు తెలియజేసింది. వైస్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ స్రవంతి వేధింపులు భరించలేక అనేకమంది విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకసార్లు స్టీల్ బాటిల్స్ తో విద్యార్థులను కొట్టిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఇదేమని ప్రశ్నించిన తనను మానసికంగా చిత్రవధ చేయడమే కాకుండా టిసి బోనఫైడ్ సర్టిఫికెట్లు బ్యాడ్ క్యారెక్టర్ అని రాసి సర్టిఫికెట్ ఇస్తానని వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి బెదిరించినట్లు విద్యార్థిని తబిత తెలియజేసింది. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో వైస్ ప్రిన్సిపల్ స్రవంతి వేధింపులు శృతి మించిన కారణంగా భరించలేక గురుకుల పాఠశాల మొదటి అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలియజేస్తుంది. ఈ విషయమై తమ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా వికారాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారని వివరించారు. ఆస్పత్రి వైద్యులు ఎలా జరిగిందని ప్రశ్నిస్తే కాలుజారి మెట్ల పైనుంచి కింద పడిందని అబద్ధం చెప్పి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడి కాళ్లు నొప్పితో బాధపడుతున్న కారణంగా ఈ విషయమై తమ తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు సంగారెడ్డి లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించినట్లు తెలియజేశారు. చికిత్స కోసం దాదాపు ఇప్పటివరకు లక్ష రూపాయలు వరకు చికిత్స కోసం ఖర్చయినట్లు వివరించారు. పేద కుటుంబానికి చెందిన తమకు కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడానికి స్తోమతలేదని ఈ విషయాన్ని బహిర్గతం చేసినట్లు తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల గోల్ ఏమిటని వైస్ ప్రెసిడెంట్ స్రవంతి అడిగితే తాను మంచి పొజిషన్ లో మార్కుల సంపాదించి ఉన్నత స్థాయికి ఎదుగుతాను చెప్పడంతో తనను ఎగతాళి చేస్తూ నీ బతుకు పారామెడికల్ బెస్ట్ అని తోటి విద్యార్థుల ముందు అవమానించి వేధించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం తెలియగానే తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించారు. మొదటి అంత భవనం నుంచి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన టెన్త్ విద్యార్థి తబిత ను ఫోన్ లో పరామర్శించారు. విద్యార్థిని జరిగిన సంఘటనపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేసింది. గురుకులంలో జరిగిన సంఘటనపై వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో సమగ్ర దర్యాప్తు జరిపించి తగు చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. హాస్టల్ విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆత్మహత్యలకు పాల్పడవద్దని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. విషయం తెలిసి ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు గురుకుల పాఠశాల కొత్త గడి ముందు ఆందోళనకు దిగారు. విద్యార్థిని మానసికంగా వేధించిన వైస్ ప్రిన్సిపల్ స్రవంతిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పరీక్షలు సమయం దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులను వేధించడమేమిటని వారు ప్రశ్నించారు. కొత్తగడి గురుకుల ముందు విద్యార్థిని తల్లిదండ్రులు ఏబీవీపీ నాయకులు ఆందోళన చేయడంతో పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితిని చక్కదిద్యారు. విద్యార్థిని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే బాధ్యులైన వారిపై కేసు నమోదు చేస్తామని ఆందోళన చేస్తున్న వారికి హామీ ఇచ్చారు. కాగా కేసు కాకుండా రాజీ మార్గమే మేలు అన్నట్లు కొందరు వ్యక్తులు వైస్ ప్రిన్సిపల్ స్రవంతి వ్యవహారంలో తల దూర్చి విద్యార్థినికి మెడికల్ ఖర్చు ఇప్పించి కేసు లేకుండా ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనతో తోటి గురుకులం విద్యార్థులు భయాందోళనకు గురి అయ్యారు. ఈ సంఘటనపై ఉన్నత అధికారులు విచారణ జరిపితే మరికొన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కొత్త గడి గురుకులం సాగుతుంది. ఇప్పటికే ఈ గురుకులంలో అనేక సంఘటనలు జరిగాయి. అయినా ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. గురుకులం సిబ్బంది నిర్లక్ష్యం వీడలేదు. వేధింపులు తగ్గకపోవడం గమనార్హం..

# నాడు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..నేడు శ్రమదానంతో రోడ్లు మరమ్మతులు



**నాగార్జునసాగర్, మార్చి 3 (జనంసాక్షి) :** గతంలో మున్సిపాలిటీలోని వార్డుల వీధులలో అంతర్గత సీసీ రోడ్లు వేసి కొన్ని వీధులలో రోడ్డు పనులు పూర్తి చేయకుండా వదిలివేయడతో వేసిన రోడ్లు ఎత్తు పెరిగిపోయి వేయని రోడ్డు ఎత్తు తగ్గడంతో ఆ మార్గం గుండా స్కూల్‌కి పిల్లలు వెళ్లాలన్న పోస్ట్ ఆఫీస్ కు ఆలయానికి వెళ్లాలన్న బస్సు కోసం బస్ స్టాప్‌కి వెళ్లాలన్న ఇదే ప్రధాన రహదారి కావడం అది కాస్తా పాడై పోవడంతో ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కాలనీ అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత కొన్ని ప్రధాన రహదారులు, కూడళ్ళ వెంట ఉన్న పొడవైన, పెద్ద గుంతలు పూడ్చటంలో మున్సిపల్ సిబ్బంది, సదరు కాంట్రాక్టరు నాడు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడంతో ఇప్పుడు స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రి పూట, వాహనదారులు, పాదచారులు రోడ్ల వెంబడి వెళ్ళాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అనిభయపడుతున్నారు. స్థానికులు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా అప్పుడు, ఇప్పుడు అని కాలయాపన చేస్తున్నారే కాని పని మాత్రం జరగటం లేదు. అసలు ఒక బ్లాక్‌లో రోడ్డు పూర్తయిన వెంటనే ఆ ఖాళీ ప్రదేశాలలో, సందులలో వెంటనే ప్రమాదాలు జరగకుండా మట్టితో నింపటం జరుగుతుంది. కానీ అలాంటి ప్రయత్నాలు ఇప్పటివరకు కొనసాగించక పోవటం శోచనీయం. ఇక ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లే సమయంలో అనేక సార్లు కింద పడి గాయాల పాలవటం బండ్లు చెడిపోవడం వంటి సందర్భాలు అనేకం. దీనితో పాదాచారులు, వాహనచోదకులు, పడుతున్న ఇబ్బందులను గుర్తించినస్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పే బ్యాక్ సోసైటీకి చెందిన మోసెస్,పుల్లారావు, రామదాసు, పెంచలరాజు, నకులరావు, వీరబాబు, తమ సొంత ఖర్చులతో వీరు రామకృష్ణ సహకారంతో సోమవారం దెబ్బతిన్న రెండు ప్రధాన కూడళ్లలో స్వచ్ఛందంగా మొరం పోసి శ్రమదానం చేశారు. దీనితో స్థానికులు వారిని అభినందించారు.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేస్తే సహించం

- కేంద్ర మంత్రి వల్లే నిధులు రావడం లేదని మండిపాటు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**హుస్నాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** రాష్ట్ర అభివృద్ధిని బిజెపి అడ్డుకునే కుట్రలు చేస్తే సహించేది లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. సోమవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నా,కేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చింది అని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రి తో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డి దని ఎద్దవా చేశారు. వరంగల్ ఎయిర్ పోర్టల్ కు ఏనాడైనా కిషన్ రెడ్డి ప్రయత్నించారా..? అని ప్రశ్నించారు. బండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ బినామిగా అధ్యక్షుడు అయ్యాడని అన్నారు. మీరు అడ్డుకొనట్లయితే తెలంగాణకు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డి కి ఇష్టం లేదని అన్నారు.మేమేమీ కిసాన్ రెడ్డి నీ బిచ్చం వేయమని అడగడం లేదని, రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడుగుతున్నామన్నారు. తమిళ నాడు వంటి రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేసి,కేంద్రం నుంచి నిధులు తేవడంలో కిసాన్ రెడ్డికి ప్రణాళిక లేదన్నారు. రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి పనులు చేస్తే చెప్పాలని ప్రశ్నించారు.కుల గణన పై నేను స్వయంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుకు ఫారాలు పంపిన, వివరాలు ఇవ్వలేకపోయారన్నారు. కుల గణనపై బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహించాలి

- కలెక్టర్ సిపట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి) :** పదోతరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పదో తరగతి మార్చి 2025 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 39 కేంద్రాలు ఎంపిక చేయబడ్డాయి. జిల్లా మొత్తం మీద 7637 మంది విద్యార్థులు రెగ్యులర్గా 65 మంది విద్యార్థులు వన్స్ ఫెయిల్డ్ అభ్యర్థులు పరీక్ష రాయబోతున్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 39 చీఫ్ సూపర్డెంట్లు మరియు 39 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 6 మంది సి కస్టోడియన్లు ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందినీ నియమించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు తెలియజేశారు. సోమవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎక్కడ కూడా రూల్స్‌కు విరుద్ధంగా పని చేయరాదని, నియమ నిబంధనలు అతిక్రమించ కుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అమ్మాయిలను ఫ్రిస్కింగ్ చేయటానికి ప్రతి సెంటర్లో ప్రత్యేకమైన కేబినెట్ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. సిఎస్, డివోలు, ఇన్విజిలేటర్ మొబైల్ ఫోన్లు స్మార్ట్ వాచెస్ తీసుకుని రాకోడదని అదేవిధంగా పరీక్ష రాస్ అభ్యర్థులను కూడా ఎలక్ట్రానిక్ గార్డెన్స్ అనుమతించకూడదని తెలియజేశారు. ఎగ్జామినేషన్లో పాలుపంచుకునే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేసే జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కృష్ణ రెడ్డి, బాలాజీ ఏసిజిఈ ఆంజనేయులు, సిఎం ఓడిసిఇబి సెక్రటరీ రాజేంద్రకుమార్ యాదయ్య శెట్టి పాల్గొన్నారు.

# అవినీతికీ అడ్డాగా సబ్ రిజిస్టర్ కార్యాలయం




- చూసి చూడనట్లు జిల్లా అధికారులు
- నకిలీ డాక్యుమెంట్లతో అసైన్ భూమి రిజిస్ట్రేషన్లు

**గద్వాల్ రూరల్, మార్చి 3 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏ పని చేసినా చెయ్యి తడపవలసిందే. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎటు చూసినా అవినీతి అధికారులు ఎక్కువయ్యారు. గద్వాల జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు చేసిన ఆగని దందా గద్వాల మండల పరిధిలోని లత్తిపురం గ్రామంలో ఓ వ్యక్తి 30 ఏళ్ల కిందట పశు వుల దొడ్డికని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రేకుల షెడ్డు నిర్మించాడు. షెడ్డు కు ఇంటి నెంబర్ సృష్టించి భార్య పేరు మీద ఓనర్ షిప్ సర్టిఫికెట్ సంపాదించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. రిజిస్టర్ కార్యాలయంలో ఒక ఏజెంట్కు డబ్బులు ఇచ్చి గత సంవత్సరం రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలన్నీ కనుసన్నల్లో నడుపుతున్న సబ్ రిజిస్టర్.పత్రికల ద్వారా అధికారులకు తెలియపరిచిన పట్టీ పట్టనట్టున్నారు. ఎంతోమంది పేద ప్రజలు కుటుంబ అవసరాల కొరకు చేతిలో డబ్బు లేక అనివార్య కారణాలతో అప్పులు చేసి తీర్చడానికి డబ్బు లేక ఇబ్బందులు పడుతూ ఇండ్లు, ఇంటిస్థలాలు, పొలాలు అమ్ముకొని కొన్న వారి పేరిట రిజిస్టర్ చేయించడానికి వెళితే మధ్యలో ఉన్న దళారులు రాజ్యమేలుతూ ఏకంగా సబ్ రిజిస్టర్‌తో చెయ్యి కలిపి దందాలు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. పత్రిక ప్రతినిధి సబ్ రిజిస్టర్‌ను వివరణ కోరగా స్పందించడం లేదు. జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వారిపై ఇప్పటికైనా చర్యలు తీసుకుంటే ఇలాంటి అక్రమాలు ఎన్ని జరిగాయో అన్ని బయటికి వస్తాయని ప్రజలు వాపోతున్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి) :** పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సోమవారం మెదక్, మాచారం ,రాంపూర్ ఏరియాలో గల వనదుర్గ ప్రాజెక్ట్ నుండి పొలాలకు సాగునీరు అందించే మహబూబ్నగర్ కెనాల్ ను దానికి సంబంధించిన పిల్లకాలుల ద్వారా పంట పొలాలకు అందించే సాగునీరును సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండిపోకుండా ఉండేందుకు నీటి సరఫరా సమర్థవంతంగా అమలు చేసేందుకు నీటి పారుదల శాఖాధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారని వివరించారు. సింగూర్ ప్రాజెక్ట్ నుండి 4.06 టీ.ఎం.సీ సాగునీరు వనదుర్గ ప్రాజెక్ట్ కు అలికేషన్ ఉన్నదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 21 వేల 625 ఎకరాలకు సాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని వెల్లడించారు. జనవరి 15 నుండి ఏప్రిల్-చివరి వరకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికతో పది విడుదలలో సాగునీరు సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 4 విడతల్లో సరఫరా చేయడం జరిగిందని చెప్పారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విధులకు రారు... పిల్లలను పట్టించుకోరు...

- ఎమ్మెల్యే ఆగ్రహం...
- పెంచిన మెస్ బిల్లుల ప్రకారం... మెనూ పెట్టరా..
- విద్యార్థుల జీవితాలతో ఆటలా?...
- 36 మంది కి ఐదుగురు ఉపాధ్యాయులు
- హాజరు కావడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు..



**తుంగతుర్తి, మార్చి 3 (జనం సాక్షి) :** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారు. ప్రతి నెల లక్షల రూపాయలు వేతనం తీసుకుంటూ చదువు చెప్పక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఏకంగా పాఠశాల/కళాశాల విధులను నిర్వర్తించాల్సిన ప్రిన్సిపాల్ ఎక్కడో దూరంగా ఉన్నా అసిఫాబాద్లో రెగ్యులర్‌గా పని చేస్తూ డిప్యూటేషన్‌పై తుంగతుర్తిలో విధులు నిర్వర్తిస్తూ చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. మరోవైపు పెంచిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజనం అందడం లేదు. ఇట్టి విషయాలు తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. పాఠశాల ప్రార్థన సమయానికి హాజరై అక్కడ ఉన్న పరిస్థితులను చూసి నివ్వెర పోయారు.

వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల/కళాశాలలో దాదాపుగా600 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. వీరి యోగక్షేమాలతో పాటు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ నెలలో ఒకటి రెండు సార్లు విధులకు హాజరై తరచుగా డుమ్మాలు కొడుతున్నారు. ప్రిన్సిపాల్ అయితే ఏకంగా 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న అదిలాబాద్ జిల్లా అసిఫాబాద్ గిరిజన గురుకులంలో రెగ్యులర్‌గా పని చేస్తూ ప్రిన్సిపాల్‌గా డిప్యూటేషన్‌పై తుంగతుర్తిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈమె మొక్కుబడిగా నెలలో ఒకటి రెండు సార్లు పాఠశాలకు విధులు హాజరవుతూ పాఠశాలను భ్రష్టు పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో మిగతా సిబ్బంది కళాశాల/పాఠశాల స్థాయి బోధించే ఉపాధ్యాయులు కూడా ఆమె బాటని నడుస్తూ చుట్టూ చూపుగా వస్తు విధులు నిర్వర్తిస్తున్నారు. మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాస్మోటిక్ మేస్చార్జీలు పెంచారు కానీ ఈ పాఠశాలలో అందుకు అనుగుణంగా భోజనం అందడం లేదు. ఇవన్నీ విషయాలు తెలిసిన ఎమ్మెల్యే మందుల సామేలు పాఠశాల/కళాశాల ప్రార్థన సమయానికి సందర్శించి అక్కడ ఉన్న విషయాలు తెలుసుకొని నివ్వెర పోయారు 36 మంది ఉపాధ్యాయులు ఉండవలసిన పాఠశాలలో కేవలం ఐదుగురు మాత్రమే పాఠశాల విధులకు హాజరు కావడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పరీక్షల ముందు ఉపాధ్యాయులు గైర్హాజరైతే విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఏ విధంగా అందుతుందని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తిస్తూ ఇష్టాన్ని రీతిగా ప్రవర్తించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే వీరందరిపై శాఖా పరంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత కలెక్టర్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్ సి ఓ సంబంధిత గిరిజన సొసైటీ అధికారులకు తన ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వంటగదిలో నిత్యవసర వస్తువులను పరిశీలించారు మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

### మందుల సామేలు.... తుంగతుర్తి ఎమ్మెల్యే....

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను హైదరాబాదు నుండి ఉదయం 8 గంటలకు పాఠశాలను సందర్శించినట్టు తెలిపారు. ప్రార్థన సమయంలో 36 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక ఐదుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు సంబంధిత ప్రిన్సిపాల్ దూరంగా ఉన్నా అదిలాబాద్ జిల్లా లోని ఆసిఫాబాద్ గిరిజన పాఠశాలలో పనిచేస్తూ ఇక్కడ ప్రిన్సిపాల్ గా డిప్యూటేషన్ గా విధులు నిర్వర్తిస్తూ చుట్టపు చూపుగా వచ్చిపోతుందని తెలిపారు. సిబ్బంది సైతం విధులకు దుమ్మాలు కొడుతున్నారని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన పాఠశాల సిబ్బంది విధులకు గైర్హాజరవుతూ పాఠశాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. పెంచిన ధరలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం కాస్మోటిక్ మెనూ చార్జీలు తెచ్చిందని తెలిపారు పెంచిన ధరలకు అనుగుణంగా మెనూ పాటించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వీరిపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకొని అందరిని సస్పెండ్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్రస్థాయి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

## ఎల్అర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



- **అనధికార లేఔట్‌లో ప్లాట్లు, లేఔట్‌లు క్రమబద్ధీకరణ చేసుకోండి**
- **దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి**

**కీసర, మార్చి 3 (జనం సాక్షి) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అనధికార లేఔట్ లో ఉన్న ప్లాట్లు లేఔట్ క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించిందని, అందరు ఎల్ అర్ ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి కోరారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సంబంధిత సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ నాగమణి మాట్లాడుతూ 2020లో స్వీకరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను మార్చి 31 ,2025 వరకు క్రమబద్ధీకరించుకోవాలని ఫీజు చెల్లించిన వారికి "25 శాతం" రాయితీ లభిస్తుందని తెలిపారు. దానికి సంబంధించిన జీవో 28 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని అన్నారు. ఫీజు చెల్లించేందుకుగాను మున్సిపల్ కార్యాలయంలో ఎల్ అర్ ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందనీ , ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని కమిషనర్ తెలిపారు. సెలవు దినాల్లో కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా సందేహాలు ఉంటే ఎల్అర్ ఎస్ హెల్ప్ డెస్క్ ద్వారా తెలుసుకోవచ్చు అని తెలియజేసారు. ఆన్ లైన్ పై అవగాహన లేనివారు ఎల్అర్ ఎస్ హెల్ప్ డెస్క్ ద్వారా ఆన్ లైన్ ఫీజు చెల్లించుకోవచ్చనీ దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలు పేదలకేనా..?

- **పెద్దలు తప్పు చేస్తే శిక్షలుండవ్? చర్యలుండవా..!**
- **పేదలపై రెవెన్యూ అధికారుల వైఖరీ స్పష్టం చేయాలి**
- **పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను వారికే అప్పగించాలి**
- **ఆర్డీవో, కలెక్టర్, రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తాము**
- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రవీంద్రచారీ**



**హయత్‌నగర్, మార్చి 3 (జనం సాక్షి) :** ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహారించే అధికారులు అందిరి పట్ల ఒకే విధానంతో పని చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారీ సూచించారు. పేదలకు, పెద్దలకు వేరు వేరుగా రెవెన్యూ నిబంధనలు లేవని అధికారులకు సున్నితంగా హెచ్చరించారు. హయత్నగర్ మండల పరిధిలోని ముదిరాజ్ కాలనీ లోని ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములను సీపీఐ పార్టీ ఎల్బీనగర్ కన్వీనర్ సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారి లు కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ హయత్నగర్ అన్మగల్ రెవెన్యూ పరిధిలోని 255 సర్వే నెంబర్లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకునేందుకు పేదలకు అసైన్డ్ చేసిందన్నారు. ఈ అసైన్డ్ భూమిని రైతులు ఆర్థిక అవసరాల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు 40 గజాల నుంచి 70 గజాల వరకు విక్రయాలు జరిపినట్లు తెలిపారు. ఆ పేదలకు విక్రయించిన భూమిలోకి వాళ్లను వెళ్లనివ్వకపోవడం దారుణమాన్నారు. గతంలో హెచ్ఎండీఏకి ఈ ప్రభుత్వ భూమిని అభివృద్ధి కోసం అప్పగించాలని స్థానిక నియోజకవర్గ ప్రజా ప్రతినిధి రైతు లతో చేతుల కలిపి నట్లు కొనుగోలుదారులు వివరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో కొనుగోలు చేసిన పేదలను పోజిషన్ లోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారు. అదే సర్వే నెంబర్లో మరో వైపు పెద్దలు కబ్జాలు చేసుకోని ఇండ్లు నిర్మిస్తే మౌనంగా ఎందుకు వ్యవహారిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పేదలకు, పెద్దలకు రెవెన్యూ చట్టం ఒక విధంగానే పనిచేయాలని ఘాటుగా అధికారులను హెచ్చరించారు. హెచ్ఎండీఏకి అప్పగించిన భూమిని క్యాన్సల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికైన కాయకష్టం చేసి కోనుగోలు చేసిన పేదలకు ప్లాట్లు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారుల వ్యవహారంలో తీరు మారకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ భూ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అధికారులను సైతం వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు తెలిపారు. సుమారుగా 200 మంది పేదలు అసైన్దారుల వద్ద కొనుగోలు చేశారని, వాళ్లను ఇబ్బంది పెట్టడం సరియైన విధానం కాదని అన్నారు. 255 సర్వే నెంబర్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వివరించాలని కోరారు. పేదల పక్షపాతిగానే భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ సామీడి శేఖర్ రెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. అన్యాక్రంతమైతున్న వేల ఎకరాల భూమిని కాపాడటంలో రెవెన్యూ అధికారులు శ్రద్ద వహించారు. కానీ పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగించేందుకు ప్రభుత్వ భూమిలో గూడు నిర్మించుకుంటే రెవెన్యూ చట్టాలు గుర్తుకు వస్తాయా.... అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని వ్యాపారులకు అప్పగిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేవలం సాధారణ ప్రజలపై అధికారులు ప్రతాపం చూపించడం సరియైన పద్ధతి కాదని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతారాజు నర్సింహ్మా, హయత్ నగర్ డివిజన్ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, హయత్నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు శోభన్, అరుణ్, నియోజకవర్గ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- **ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం**
- **వామపక్షాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తాం**
- **సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 3 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు.కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులు కేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పది వేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.నిరుద్యోగ యువతకు బడ్జెట్‌లో నిరాశే మిగిలిందన్నారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బిసి కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారు ఇలా ప్రమాదాలకు గురికావడం బాధాకరమన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలేనని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు.ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన వరిపంటకు ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

- **జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి**
- **జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 193 ఆర్జీలు**



**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం పిమ్మట అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. ఒకే సమస్య పై అర్జీదారులు పదే పదే ప్రజావాణికి తిరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలు తెలియజేయాలన్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 107 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 62, ట్యాక్స్ విభాగానికి 11, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు 7 చొప్పున, ఫైనాన్స్ విభాగానికి 4, యు.సి.డి, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు రెండు చొప్పున, యు.బి.డి, అడ్మినిస్ట్రేషన్, హెల్త్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్ మెంట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 86 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 32, సికింద్రాబాద్ జోన్ లో 12, శేరిలింగంపల్లి జోన్ లో 19, చార్మినార్ జోన్ లో 9, ఎల్బీనగర్ జోన్ లో 13, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సుభద్రదేవి, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి లు గంగాధర్, ప్రదీప్, వెంకన్న, జోనల్ సిపి లు, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి, వాటర్ వర్క్స్ జి ఎం సాయి రమణ ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూతురికి పెళ్లి కుదిరింది, అంతలోనే అప్పుల భారంతో తండ్రి ఆత్మహత్య



**తూప్రాన్, మార్చి 3 (జనం సాక్షి) :** మనోహరాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డి పేట్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక పిట్ల రాజు(45) అనే వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవలే పెద్ద కుమార్తె కు పెళ్లి కుదిరింది. అంతలోనే అప్పుల బాధ తో అనంత లోకాలకు వెళ్ళాడు దీనితో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## ఆడపిల్లలకు కరాటే ఆయుధం

- **రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్..**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క**



**బూర్గంపహాడ్, మార్చి 3 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ మేడారంలో జరిగిన కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పాయం సురేష్ పోలీస్ కరాటే ట్రైనర్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీలలో సుమారు 600 మంది పాల్గొన్నారు. ఈనెల ఆదివారం జరిగిన కరాటే పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ కేటగిరీలలో బంగారు పథకాలు సాధించారు. ఈ పథకాలు తేజశ్రీ, లీకాషామ, కీర్తన, అక్షయ, అక్షర, త్రిష, శాన్విక, పూజిత, సహస్ర, సతీష్, సిద్దు, సమీర్, చక్రి, ప్రవీణ్, ధార్మిక్, హృతిక్, రుషాంత్, సనత్ నాధ్, చరిత్, సాత్విక్, జయదీప్, అయాన్ సాధించిన వారిలో ఉన్నారు. వీరందరినీ అభినందిస్తూ మంత్రి సీతక్క, పాయం సురేష్, తెలంగాణ పోలీస్ కరాటే ట్రైనర్ కరాటే ప్రాముఖ్యత గూర్చి తెలుపుతూ విద్యార్థులకు ప్రశంసలు అందజేశారు. విద్యార్థుల కరాటే ట్రైన్ మాస్టర్ బి. కిరణ్, డబల్యు ఎఫ్ఎస్‌కేఓ కొత్తగూడెం అధ్యక్షులు వీరిని అభినందించిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి) :** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 373 సర్వేనెంబర్లో కొల్చారం మండల రెవెన్యూ అధికారులు సోమవారం కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పరిశీలించి అట్టి భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పాతారు. రాంపూర్ గ్రామంలోని తేనెలకుంట 4- 20 గుంటలు, కప్పలకుంట 4 ఎకరాలు, ప్రభుత్వ స్థలం 4 ఎకరాలు, మొత్తం 12 ఎకరాలు 20 గుంటల భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, రాంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాల జోలికొస్తే సహించం

- **ఇళ్ల స్థలాల బైబ్యాక్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడించిన సీపీఐ (ఎం)**
- **ముట్టడి ఉద్రిక్తం, తోపులాట**
- **కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన బాధితులు**
- **పోలీసులకు, సిపిఎం కార్యకర్తలకు వాగ్వివాదం**
- **శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, మార్చి 3 (జనం సాక్షి) :** రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలని, మరియు 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల బై బ్యాక్ కు వ్యతిరేకంగా సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ధర్నా చౌక్ నుంచి ప్రదర్శనగా బయలుదేరిన ఇళ్లసలాల బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళన ఉద్రిక్తమైంది. ముట్టడికి వచ్చిన సిపిఎం శ్రేణులు, ప్రజలు కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద నుండి లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు మరియు కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఇళ్ల స్థలాలను గుంజుకోవద్దంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల జోలికి వస్తే సహించబోమని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని ఈ కాలనీలో పేదల ఇళ్ల స్థలాల బై బ్యాక్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాలను గుంజుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. జిల్లా మంత్రులు, కలెక్టర్ జోక్యం చేసుకొని పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఆటంకాలు కల్పించవద్దని అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ అనేక దఫాలుగా నిర్వహించిన పోరాటాల ఫలితంగానే గతంలో ఖమ్మం నగరంలోని పేదలకు రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం రెవిన్యూ లో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని అన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నగరానికి అతి సమీపాన ఉన్న రఘునాథపాలెం మండలంలో పేదలకు కరెంటు లేకుండా నీటి సౌకర్యం లేకుండా జీవిస్తున్నారని వారు తెలియజేశారు. వెంటనే కాలనీలో మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, మండల కార్యదర్శి భూక్య శ్రీనివాస్, షేక్ నాగుల్ మీరా, డివిజన్ నాయకులు షేక్ సైదులు, యర్రా రంజిత్, గుగులోత్ కుమార్, కూరపాటి శ్రీనివాస్, ప్రజా సంఘాల జిల్లా నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి




- **అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి) :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ సోమవారం సంబంధిత అధికారులతో కలిసి కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని మున్సిపల్ మరియు గ్రామ పంచాయతీ ప్రాంతాలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్ర స్థాయిలో ప్రత్యేక బృందాలు పరిశీలించి, ఎటువంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. నీటిపారుదల శాఖ ఎఫ్‌టిఎల్ , రెవెన్యూ, ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాల మొదలైన వాటిని తనిఖీ చేయాలి, డాక్యుమెంటేషన్ తయారీ పరంగా మున్సిపల్ పంచాయతీ సిబ్బంది తనిఖీ చేయాలి. ఉమ్మడి సర్వే బృందం దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారం ఇచ్చి, వివరాలు మరియు వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. డిఆర్ఓ భుజంగరావు,మెదక్ ఆర్డీవో రమాదేవి, డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీఓ సంబంధిత సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# కబ్జాల నాగరాజు.. నీ అక్రమాల లెక్క తేలుస్తాం

**ఖమ్మం, మార్చి 03, (జనం సాక్షి):**



**ఆటో డ్రైవర్ వి నీకు ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి**
**నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది**
**అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?**
**బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజుపై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్**

కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ధ్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు. సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు. నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు. ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు. రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు. పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తోలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు. సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం

**శాయంపేట, మార్చి 3 (జనం సాక్షి):**



రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ, నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్‌స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్ అప్పుగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఏంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్ధురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్ధురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ,పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమములో డిసిపి రవీందర్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై పర్యవేక్షణ ఉండాలి..

## అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు..

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాలల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఎడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# బహుళ జాతి కంపెనీలతో మోసపోయాం

**నూగూర్ వెంకటాపురం, మార్చి 3(జనం సాక్షి) :**



**రైతులకు న్యాయం చేయండి**
**మోసపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి**
**వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేసిన కమ్మరిగూడెంమొక్క జొన్నరైతులు**

బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని కమ్మరిగూడెం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు వ్యవసాయ అధికారి జాడి ప్రియాంకకు రైతులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఎకరాకు 4 టన్నులు వస్తుందని మాయ మాటలు చెప్పి బహుళ జాతి మొక్కజొన్న విత్తనాలైనా సింగెంటా కంపెనీ వెంకటాపురం డీలర్స్ మాతో పంట సాగు సాగు చేర్పించడం జరిగిందని, ఒక ఎకరానికి రెండు టన్నుల దిగుబడి కూడా రాలేదని, పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు,ఇంకా పెటిలైజర్ షాపులకు ప్రతి ఎకరానికి 50వేల రూపాయలు అప్పు పడతామని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఇలా అప్పుల పాలైతే సావె చరమాని అన్నారు.ప్రభుత్వం స్పందించి నష్ట పోయినా ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మరిగూడెం రైతులు పూనెం శ్రీను,విజయ్,రవి,ప్రసాద్ , సాయం నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# సాగునీటికి రైతుల ఎదురుచూపులు



**కడెం, మార్చి 3(జనం సాక్షి):**

కడెం మండలంలోని లింగాపూర్, సారంగాపూర్, మాసాయిపేట్, ఎలగడప, పెత్తార్పు, దిల్దర్ నగర్, పాత మద్దిపడిగా , కొత్త మద్ది పడగ, పెద్దూర్ లంబాడి తండా గ్రామాల గ్రామస్తుల రైతులు వరి పంట పొలాలకు సదర్మాట్ కాలువ సాగు నీరు అందక రైతులు చాలా నష్టపోతున్నారు. గత వారం రోజుల నుండి తమ పంట పొలాలకు సాగు నీరు అందక వరి పంటలు ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. అంది అందని నీరుకి ఎదురుచూపులు చూస్తూ, కెనాల్ కాల్వ ఓడ్ల పై పడి కాపులు కాస్తున్నారు. ఈ విషయంపై నీటి పారుదల శాఖ అధికారులకు తెలిపిన పై విషయమును పట్టించు కోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సదర్ మట్ కడెం మండల ఆయా కట్టుకు సాగు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని పై గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కు నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులని కోరుతున్నారు.

# స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు శ్రీపాదరావు



**మంథని, (జనంసాక్షి)**

**ప్రజల గుండెల్లో చిరంజీవి నిలిచి ఉన్నారు**
**జయంతి వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు**

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించిన దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకల్లో సభా ప్రారంభకులు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా పనిచేసి స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాద రావు అని అన్నారు. 26 ఏళ్ల కిందట నాన్న ని కోల్పోయాం. కానీ... ఇప్పటికీ ఆయన ప్రజల గుండెల్లో చిరంజీవిగానే ఉన్నారనన్నారు. తన పనితీరుతో పార్టీలకు అతీతంగా అభిమానులను ఆయన సంపాదించుకున్నారు. అందర్నీ కలుపుకొని వెళ్ళారు. ప్రజల కోసమే చివరి క్షణం వరకు తపించారు. అదే స్ఫూర్తితో ఆయన చూపిన అడుగు జాడల్లోనే మా కుటుంబ సభ్యులం నడుస్తున్నాం అని స్పష్టం చేశారు. నాన్న భౌతికంగా మా నుంచి దూరమైనా.. ఆయన ఆశయాలు, ఆలోచనలు మాతోనే ఉన్నాయి. వాటిని ముందుకు తీసుకెళ్లాల్సిన బృహత్తర బాధ్యత మాపై ఉంది. మేం ప్రజలకు చేయాల్సింది చాలా ఉంది. ప్రజలు మాపై చూపించే అభిమానం, ప్రేమకు సదా కృతజ్ఞులం. మా చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తాం. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన లేని లోటును పూడ్చలేనిది. తనదైన పని తీరుతో రాష్ట్ర రాజకీయాలపై తనదైన ముద్రను వేశారు. నాన్న జయంతిని ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించడం ఆయనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. ఇందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితర ప్రభుత్వ పెద్దలకు మా కుటుంబం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. ఆయన పై అభిమానంతో పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ శాసన సభ్యులు పాల్వాయి హరీష్, పైడి రాకేష్ రెడ్డికి ధన్యవాదాలు.. అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంఎల్ఏలు మల్ రెడ్డి రంగారెడ్డి, మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేగాంలో కత్తిపోట్ల కలకలం

**ఆర్మూర్, మార్చి 2 ( జనం సాక్షి):**





ఆర్మూర్ మండలంలోని దేగాం గ్రామంలో పాత కక్షల కారణంగా ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాల దాడి కత్తిపోట్లకు దారి తీసింది. బాధితుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం ఐనర్ల నాగరాజు (25) తండ్రి గంగాధర్ పని నిమిత్తం ఇంటి నుండి బయటకు వచ్చాడు.గ్రామంలోని నారాయణ మందిరం వద్ద బైక్ పై కూర్చుని ఉన్న నాగరాజును అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కాంతి శ్రీధర్, శ్రీకాంత్, అశోక్ మధ్య ఘర్షణ జరిగి అడ్డగించి పైశాచికంగా కత్తిపోట్లతో పొడిచారు.హుటాహుటిన 108 అంబులెన్స్ కు కాల్ చేయగా క్షతగాత్రుని ప్రథమ చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు .క్షతగాత్రుడి శరీరంలో సుమారు పది చోట్ల కత్తిపోట్లతో గాయపరిచాడు.ఇంకో వర్గం వారు సైతం అదే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం రాగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం జరిగింది.ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రుడి తండ్రి గంగాధర్ 100 కి డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని వివరాలను సేకరించి దర్యాప్తును ముమ్మరం చేశారు.క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్స కొరకు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

# అవినీతి కబ్జా కోరులా మాటలు ఎవరు నమ్మరు



**వనపర్తి బ్యూరో, మార్చి 03 (జనంసాక్షి)**

**జీవో లేకుండా ఐటి టవర్ శంకుస్థాపన**
**కేటీఆర్, నిరంజన్ రెడ్డిపై కేసు పెడతాం**
**మరో వెయ్యి కోట్లతో కొత్త ప్రణాళిక సిద్ధం**
**ముఖ్యమంత్రి సభ విజయవంతం పై ఎమ్మెల్యే మేఘారెడ్డి హర్షం**

ఐటీ టవర్ కు ఎలాంటి జీఓ లేకున్నా వనపర్తి జిల్లా ప్రజలను మోసం చేయడానికి శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై కేసు పెట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి తెలిపారు, ముఖ్యమంత్రి పర్యటనకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మెఘా రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ధన్యవాదాలు తెలిపారు. సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధికి శంకుస్థాపనలు చేయడం జరిగిందని,త్వరలో మరో వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం ఇక్కడే చేసి జిల్లను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నదే ఆయన లక్ష్యమని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జయరాములు యాదవ్ పేరు ఇంటిగ్రేటెడ్ నేషనల్ స్కూల్ కు, వనపర్తి ప్రజలకు ప్రజా డాక్టర్ గా రెండుసార్లు మేజర్ పంచాయతీ చైర్మన్ గా ఎమ్మెల్యేగా సేవలందించిన డాక్టర్ బాలకిష్ణయ్య పేర్లను ప్రభుత్వ ఆసుపత్రికి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే సి ఎస్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నాగవరం శివారులో ఐటీ టవర్ కు జీవో లేకున్నా శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని ఆయన అన్నారు. వనపర్తిని అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న మాజీ మంత్రి ఎక్కడ ఉందని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టును రూపులు దిద్ది మేమే ప్రాజెక్టులు కట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి అంటే గ్రామస్థాయి నుంచి తెలుసని మొదటగా సర్పంచ్ గా ఎంపీటీసీగా ఎంపీపీగా ప్రజలకు పాలన ఏ విధంగా అందించాలని మాకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. త్వరలో గొల్లపల్లి దగ్గర కొత్త రిజర్వాయర్ మంజూరు చేయించుకుని తీసుకొస్తామని ఆయన తెలిపారు. వనపర్తి లో అగ్రికల్చర్,ఆర్డీఓఆఫీస్ మరికొన్ని కార్యాలయలు సొంత బిల్డింగ్ లేదని మంజూరుకు ప్రపోజల్ పంపినట్లు ఆయన తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యేగా ప్రజల అవకాశం ఇచ్చారని నీతి నిజాయితీగా పని చేస్తానని కుంటలు గాని గుంటలు గాని ఆక్రమించుకోనని వనపర్తికి సేవకునిగా పనిచేస్తానని ఆయన అన్నారు. అభివృద్ధి చేసే వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మీకు ఒక సీటు కూడా రావని అబద్ధాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. వనపర్తి ఔటర్ రింగ్ రోడ్డుకు ఫారెస్ట్ పర్మిషన్ గాని టెండర్ గాని లేదని గత మాజీ మంత్రి హంగామా హార్భాటం చేశారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చర్ల చందర్. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పెబ్బేరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పకడ్బందీగా అమలు చేయాలి



**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి ):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బెంగళూరు బృందంతో కలెక్టర్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో బెంగళూరు బృందం పర్యటించి ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ లో సమస్యలను నివృత్తికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంగ్లీష్ ,తెలుగు సబ్జెక్టులలో నెలకొన్న సమస్యల గురించి కలెక్టర్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందానికి వివరించగా సమస్యలను నివృత్తి చేసి చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ రూపొందించిన బృందం సభ్యులు అనంతి ఆకాష్, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 04 మార్చి 2025

# సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి



- రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చి 3 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్న ఆయా సంఘాల భవనాలు కుల సంఘాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని, తద్వారా ఆయా సంఘాలు సామాజిక చైతన్యాన్ని పురవృద్ధిని సాధించాలని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ పరిధి అయ్యప్ప సొసైటీ పరిధి మాదాపూర్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య సంఘ కార్యాలయాన్ని డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ ప్రాంత నూతన కార్యాలయంను సోమవారం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. సంఘ కార్యాలయం కానీ, సంఘ ఉమ్మడి భవనం ఏర్పాటు చేసుకోవడంద్వారా సంఘ సభ్యుల సమస్యలను తెలుసుకోవడానికి ఒక వేదికగా దోహదపడుతుందని, అందరూ కలిసి వాటిని పరిష్కరించుకోవడానికి వెసులుబాటు లభిస్తుందని, చిన్న చిన్న సమావేశాలు నిర్వహించుకోవడానికిసైతం ఆయా సంఘ కార్యాలయం ఎంతగానో దోహదపడడం తథ్యమన్నారు. సంఘ సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో మాదాపూర్ శ్రీ కన్యకా పరమేశ్వరి సంఘ కార్యాలయాన్ని నిర్మించుకోవడం హర్షించదగ్గ విషయమని ఇది ఎన్నో సంఘాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆర్యవైశ్య సంఘం తోపాటు అన్ని కుల సంఘాలకు తాను చేదోడువాదోడుగా ఉంటూ వారి సామాజిక అభివృద్ధికి తప్పకుండా తల వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ భరోసాని వ్యక్తం చేశారు. ఏచిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చినా తప్పకుండా పరిష్కరిస్తానని, ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని చైర్మన్ గాంధీ హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ కొక్కల్ల బాల్ రాజు గుప్త, జనరల్ సెక్రటరీ కొండూరు మురళి గుప్త, కోశాధికారి దొడ్ల సుధాకర్ గుప్త, మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్త, శ్రీనివాస్ గుప్త, బద్దం భాస్కర్ గుప్త, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పేట్ కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్లో ఎలుకల బెడద..!!

- 8 మంది బాలికలను కాటేసిన ఎలుకలు
- నవాబ్ పేట ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసిన డాక్టర్లు
- హాస్టల్ తనిఖీ చేసిన తాసిల్దార్ ఎంపీడీవో





**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనంసాక్షి) :** రోడ్లపై వెళ్తే పిచ్చి కుక్కలు కాటు వేయడం చూసాం.. మరుగున్నచోట పాములు తేళ్లు చేరి కాటు వేయడం విన్నాం.. నిత్యం కిటకిటలాడే హాస్టల్లోకి ఎలుకలు చొరబడి విద్యార్థులను కాటు వేసిన వైనం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న ఎనిమిది మంది విద్యార్థులను ఎలుకలు కాటేశాయి. బాలికలంత మంచాలపై నిద్రపోతున్న సమయంలో రాత్రివేళ ఎలుకలు బాలికల కాళ్లకు కాటు వేశాయి. దీంతో హాస్టల్ సిబ్బంది నవాబ్ పేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించారు. హాస్టల్లో అవుట్ స్టోర్స్ కింద ఉన్న నర్స్ భవాని అనే విద్యార్థినికి ప్రాథమిక చికిత్స చేయలేదు. ఇంతకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఉచిత సలహా ఇచ్చి పంపి వేశారు. దీంతో ఆ బాలిక ఇంటికి వెళ్లి రెండు కాళ్లకు ఎలుక కాటు వేసిన చోట ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీంతో బాలిక తల్లిదండ్రులు హాస్టల్ కు వచ్చి గొడవ చేయడంతో హాస్టల్ విద్యార్థులకు ఎలుకలు కాటేసిన విషయం వెలుగులోకి వచ్చింది. హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కాటేసిన విషయాన్ని హాస్టల్ సిబ్బంది గోప్యంగా ఉంచారు. ఈ విషయం తెలియగానే తాసిల్దార్ జయరాం ఎంపీడీవో అనురాధ స్థానిక డాక్టర్ రోహిత్ హాస్టల్ తనిఖీ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హాస్టల్లో ఉన్న చాలీచాలని వసతులతో ఎలుకలు వసతి గృహం లోకి ప్రవేశించి కాటు వేశాయ లేక పెరిగిపోయిన చెత్తాచెదారం వల్ల గదుల్లోకి ప్రవేశించి కాటేశాయ అనే విషయమై అధికారులు హాస్టల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మళ్లీ ఇలాంటి సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నా మాట వాస్తవం కాదని తేలిపోతుంది. తాండూర్ కుల్కచర్ల వికారాబాద్ సంఘటనలు మరువకముందు నవాబ్ పేట్ కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ ల మరో సంఘటన జరగడం విశేషం..

## శిథిలావస్థలో గ్రామీణ పశు వైద్యశాల..

- వైద్యం కోసం వెళ్లాల్సిందే మండల పశువైద్యశాల!



**బొంరాస్‌పేట, మార్చి 3 (జనంసాక్షి) : తుంకిమెట్ల గ్రామానికి చెందిన గ్రామీణ** పశు వైద్యశాల శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది.గ్రామంలో పశువులకు వైద్యం కావాలంటే మండల కేంద్రంలో ఉన్న మండల పశు వైద్యశాలకు వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తాయి.అధికార యంత్రాంగం స్పందించి శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలను బాగు చేసి గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్యం అందేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓయూ యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి




**ఓయూ, మార్చి 3 (జనం సాక్షి) :** యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలనీ ఈ ముసాయిదా వల్ల యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తినేవిధంగా ఉంది అని పిడిఎస్యు జాతీయ నాయకులు మహేష్ డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మందా నవీన్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అన్ని యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## దాన అందకపోవడంతో కోళ్లు మృత్యువాత

- పశువైద్యాధికారి వీరేశం



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనంసాక్షి) :** దాన అందకపోవడం, ఒక్కసారిగా ఉష్ణోగ్రత పెరగడంతోనే కోళ్లు మృత్యువాత పడ్డట్లు కొల్చారం పశు వైద్యాధికారి వీరేశం తెలిపారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన సతీష్ గౌడ్ పౌల్ట్రీ ఫామ్‌లో సుమారు 1200 కోళ్లు చనిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న వెంకాబ్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతు భయభ్రాంతులకు గురయ్యాడు. అందరూ అనుకున్నట్టు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. సోమవారం తెల్లవారుజామున మళ్లీ సుమారు 1500 కోళ్లు చనిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న కొల్చారం మండల పశువైద్యాధికారి వీరేశం, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వాటి పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమరీగా ఉష్ణోగ్రత పెరగడం, దాన సరిగా అందకపోవడం వలన చనిపోయాయని తెలిపారు. అంతేకానీ అందరూ అనుకున్నట్టు బర్డ్ ఫ్లూ వచ్చింది అని ఎవరు అపోహలకు పోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య, గోపాల మిత్రలు మహిపాల్, ప్రవీణ్, రైతు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కిలోల గంజాయి పట్టివేత

- ఇద్దరిని అదుపులోకి తీసుకుని పోలీస్‌లు

**చేవెళ్ల, మార్చి 3 (జనంసాక్షి) :** అక్రమంగా నిషేధిత గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను పట్టుకుని వారి నుంచి 9 కిలోల గంజాయిని చేవెళ్ల పోలీస్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలి చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసారం గేట్ సమీపంలో ఉన్న చేవెళ్ల బైపాస్ రోడ్డు వద్ద ఒక కారు, యాక్టివా వాహనంతో పాటు నాలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా అటు ఇటు తిరుగుతు పోలీస్ లకు కన్పించారు. దీంతో పోలీస్ లు వారి వద్దకు వెళ్లగా ఇద్దరు వ్యక్తులు పారిపోగా మరో ఇద్దరిని పోలీస్ లు పట్టుకుని వారి వద్ద ఉన్న వాహనాలను తనిఖీ చేయగా రెండు బ్యాగుల్లో కలిపి 9 కిలోల గంజాయ్ని లభించింది. దీంతో వారిని చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు పట్టుబడిన నిందితులు గోబెరు వెంకట చైతన్య అలియాస్ షేక్ రిజ్వాన్, కురెల్లా సాయి అరుణ్ పట్టుబడగా మరో ఇద్దరు షేక్ అబ్బాస్, గణేష్ పరిపోయారు. కాగా పట్టుబడిన గంజాయి మియాపూర్ చెందిన శ్రీకాంత్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ చెందిన సేనల నుంచి తీసుకున్నట్లు పోలీస్ల విచారణలో నిందితులు ఒప్పుకున్నట్లు పోలీస్‌లు పేర్కొన్నారు. నిందితులోపాటు, కారు నం టిఎస్07యుఎల్7010, హెూం డా యాక్టివా టిఎస్07 జీటి5042 లతో పాటు పది వేల నగదు, రెండు సెల్ పోన్లు, రెండు వెయినింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నాట్లు పోలీస్ లు స్పష్టం చేశారు. పరిపోయిన మరో ఇద్దరిని పట్టుకునేందు పోలీస్లు ప్రత్యేకంగా గాలిస్తున్నారు.

## నేతన్నకు చేయూత పథకంలో అవకాశం కల్పించండి



**జోగులాంబ గద్వాల, మార్చి 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత, త్రిఫ్ట్ ఫండ్ పథకంలో మాకు అవకాశం కల్పించండి అని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు జరిగిన ప్రజావాణిలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో గట్టు మండలం కొత్తపల్లి గ్రామ చేనేత కార్మికులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలు నుండి చేనేత వృత్తిని నమ్ముకుని జీవనాధారం కొనసాగిస్తున్న మాకు చేనేత సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా చేనేత జ్యువలరీ శాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మీలాంటి యువత చేనేత వృత్తిని చేస్తున్నందుకు చాలా సంతోషం. మీలాంటి యువకులు ముందుకు వచ్చి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని, కులవృత్తులను కాపాడాలని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో మీలాంటి యువకులకు ముందుముందు మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు మోహన్, వీరేష్, హెూసూరు శ్రీరామ్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పూర్తి కోసం గ్రామస్తుల వినతిపత్రం



**గద్వాల్ రూరల్, మార్చి 3 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజావాణిలో నీలహళ్లి పెద్దవాగు నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు చిలుక మునెప్ప ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ కు గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్యకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేసిన నీలహళ్లి గ్రామ ప్రజలు.మునెప్ప మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంలో ఎన్నికలకు ముందు ఆగమేఘాల మీద బ్రిడ్జి కూల్చి కొత్త నిర్మాణం చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే,బ్రిడ్జి కూల్చితే కూల్చారు ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపలేదు ఏ బ్రిడ్జి కొత్తగా నిర్మిస్తున్నా కొత్త రోడ్డును పోయే మార్గాన్ని చేసి కూల్చుతారు.అటువంటి ఆలోచన లేవీ చేయకుండానే ఈ పని చేయడం దారుణం ఇంతటి దుర్మార్గం చేసిన వారు పాలకులు ఎవరైనా సరే గద్వాల నుండి రాయచూర్ వెళ్ళాలంటే ఇరుకు దారిలో ప్రజలు పడుతున్న అవస్థలు బాధలు,వర్ణనాతీతం, ట్రాఫిక్ జామ్ ప్రయాణికులు ఎంతోమంది కింద పడ్డారో తెలీదు.ఇటు మండల అధికారులు గాని, ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గాని నేటికీ సమస్య వైపు తొంగి చూడకపోవడము సిగ్గు చేటు,ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్,విద్యుత్ శాఖ సమన్వయం లోపం వల్ల జాప్యం అవుతుంది అని చెబుతున్నారు.ఈ యొక్క బ్రిడ్జ్ 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు కానీ 2సంత్సరాలు కావొస్తున్నా పూర్తి కాలేదు కాంట్రాక్టర్ ను గ్రామ పెద్దలు అడగ్గానే మాకు బిల్లులు కాలేదు అందుకే ఆపివేశము అని చెప్పుకొచ్చారు. సమస్య పరిష్కారంకై గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జికీ సరితా తిరుపతయ్య జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కు వినతిపత్రం అందజేసి వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావాలని తెలియజేశారు. ఉపాధి పథకం ద్వారా పనులు చేపట్టి బ్రిడ్జిని పూర్తిచేస్తే ఇటు గ్రామస్తులకు సౌకర్యంతోపాటు నిరుద్యోగ లకు ఉపాధి అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రాస్తుస్తులు చిలుక మునెప్ప, బుల్లా వీరేష్, కృష్ణ మూర్తి, ఆటో రఫీ, కావాలి నాగరాజు, చాకలి విజేంద్ర, గురువు ఈరన్న,రాము, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ, మార్చి 3 (జనం సాక్షి) :** హబ్సీగూడ డివిజన్ పరిధిలోని స్ట్రీట్ నంబర్ 8 లో గల గిరిజన బస్తిలో సీ ఏస్ ఆర్ ఫౌండ్స్ తో ఏర్పాటు చేసిన నూతన గ్రంధాలయాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా, ప్రజలకు మేలుకోలిపె జాగృతజ్యోతులుగా సమాజానికి మార్గదర్శకాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను పొందుపరిచే గ్రంధాలయాలు దేవలయాలతో సమానం.మారుతున్న కాలంతో పాటు గ్రంథాలయాలను అధునీకరించాలని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీష్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నవీన్, దినేష్ , వీరేందర్ గణేష్, కిషోర్, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.రజినీ




**వనపర్తి క్రైమ్, మార్చి 3 (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. సోమవారం కొత్తకోటలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముగారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అత్యున్నతమైన స్థాయికి ఎదగాలి అని, సూచించారు సమాజంలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలను అయినా ఎదుర్కొని మహిళలు వారి జీవిత ఆశలను నెరవేర్చుకోవాలని కోరారు.అన్ని వర్గాల బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని, తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ బాల కార్మికుల చట్టం మోటారు వెహికల్ చట్టం గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య డిప్యూటీ లార్డ్స్ జీ ఉత్తరయ్య ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- ఎంపీ ఈటెల రాజేందర్



**శామీర్‌పేట, మార్చి 3 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టియుడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను జిల్లా కమిటీ సభ్యులతో కలిసి టీయూడబ్ల్యూజే రాష్ట్ర, మేడ్చల్ జిల్లా డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను తాను పార్ల మెంటులో సైతం లేవదీసిన విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం వార్తలు సేకరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల సంక్షేమం బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులందరితో తాను త్వరలోనే ప్రత్యేకంగా సమావేశం అవుతానని, అందుకు తగు ఏర్పాటు చేయాల్సిందిగా మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పి విక్రం రెడ్డికీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, విజయ్,ఏవి శ్రీధర్ రావు, గంగరాజు, రాజుగల్ల భూపాల్, క్యాతం రవి, పల్ల మహేందర్ రేడ్డి , కూకుట్ల నరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో.. బూస్ట్

- ట్రాంప్ ప్రకటనతో ఊపు
- క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు



**వాషింగ్టన్, మార్చి 3 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లను చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ (క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటుచేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్(సోలానా,), ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిప్టోపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో నిల్వల ప్రస్తావించలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా.. బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిప్టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే.. క్రిప్టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేశారు. ఈ సంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక గతంలో క్రిప్టో కంపెనీలపై జరుగుతున్న చాలావరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.

# నష్టాలను పూడ్చుకునే యత్నం

### వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రిక్




**ముంబై :** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బంది కి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూరిమెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెల వ్యవధిలో ఓలా (క్రైజ్) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండోసారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగించింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరిగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసు కున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్‌ఎస్‌ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

# బాంబే హైకోర్టుకు సెబీ మాజీ చీఫ్



**ముంబయి:** అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలపై సెబీ మాజీ చీఫ్ మాధవి పురీ బచ్.. బాంబే హైకోర్టును ఆశ్రయించారు. బచ్ తో పాటు బీఎస్ఈ ఎండీ, సీఈఓ సుందరరామన్ రామమూర్తి, పబ్లిక్ ఇంట్రెస్ట్ డైరెక్టర్ ప్రమోద్ అగర్వాల్, సెబీ పూర్తికాల సభ్యులు అశ్వనీ భాటియా, అనంత్ నారాయణ్, కమలేశ్ చంద్ర వర్ష్ణేపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఏసీబీ కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆ ఆదేశాలను కొట్టి వేయాలంటూ వారు అత్యవసర విచారణను కోరారు. దీనిపై జస్టిస్ ఎస్ జీ దిగే నేతృత్వంలోని సింగిల్ బెంచ్ మంగళవారం విచారణ జరపనుంది. అప్పటి వరకు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు అమలుచేయొద్దని ఆదేశించారు. సెబీ మాజీ చీఫ్, సెబీ డైరెక్టర్ల తరఫున అశ్వనీ భాటియా, అనంత్ నారాయణ జి, కమలేశ్ చంద్ర వర్ష్ణే తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. బీఎస్ఈ ఎండీ, సీఈఓ సుందరరామన్ మూర్తి, మాజీ చైర్మన్ పబ్లిక్ ఇంట్రెస్ట్ డైరెక్టర్ ప్రమోద్ అగర్వాల్ తరఫున సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ హాజరయ్యారు. స్టాక్ మార్కెట్లో అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మాజీ చైర్పర్సన్ మాధవి పురి బచ్‌తో పాటు ఐదుగురు ఉన్నతాధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ముంబయిలోని ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానం న్యాయమూర్తి శశికాంత్ ఏక్‌నాథ్‌రావు బంగర్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆయా అంశాల్లో నియంత్రణాపరమైన లోపాలు చోటుచేసుకున్నాయని, కుట్ర జరిగిందనేందుకు ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నందున.. పారదర్శక, నిష్పాక్షిక విచారణ అవసరమని భావిస్తున్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. 1994లో బీఎస్ఈలో 'కాల్స్ రిఫైనరీస్ లిమిటెడ్' కంపెనీ షేరు నమోదుకు అనుమతులు ఇవ్వడంలో, పెద్దఎత్తున ఆర్థిక మోసం, నియంత్రణ నిబంధనల ఉల్లంఘన, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ థానేకు చెందిన విలేకరి సపన్ శ్రీవాస్తవ దాఖలు చేసిన పిటిషన్పై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి బంగర్ తాజా ఉత్తర్వులు జారీ చేశారు.

# మార్కెట్లోకి షార్ప్ కొత్త ఎసి ఆవిష్కరణలు



**హైదరాబాద్ :** జపాన్‌కు చెందిన ప్రముఖ గృహోపకరణాల కంపెనీ షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) మార్కెట్లోకి ఎయిర్ కండీషనింగ్ టెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణలను విడుదల చేసినట్లు తెలిపింది. భారత మార్కెట్లోకి రిర్యూ, సీర్యో, ప్లాస్మా చిల్ సిరీస్‌లతో అడుగుపెడుతున్నట్లు షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఒసాము నరిటా వెల్లడించారు. ఈ అధునాతన ఎయిర్ కండిషనర్లు అసమానమైన శీతలీకరణ పనితీరు, శక్తి సామర్థ్యంతో వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చనున్నాయన్నారు. వీటి ప్రారంభ ధరలు రిర్యూ సీరిస్‌లో రూ.39,999, సెరియోలో రూ.32,499, ప్లాస్మా చిల్‌లో రూ.32,999గా ఉంటాయన్నారు.

# నష్టాల్లో సూచీలు.. నిఫ్టీ 22,119

### 73 వేల దిగువకు పడిపోయి కోలుకున్న సెన్సెక్స్..




శుక్రవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు సోమవారం కూడా అదే బాటలో కొనసాగాయి. లాభాలతో ప్రారంభమై నష్టాల్లోకి వెళ్లిపోయాయి. గత కొన్ని వారాల్లో సెన్సెక్స్ ఏకంగా 12500 పాయింట్లకు పైగా కోల్పోవడం విశేషం. గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగియడంతో సోమవారం దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. అయితే ఆ లాభాలు ఎక్కువ సేపు నిలవలేదు. సెన్సెక్స్ ఒక దశలో 72,800 దిగువకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. శుక్రవారం ముగింపు (73,198)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 220 పాయింట్లకు పైగా లాభంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 400 పాయింట్లకు పైగా కోల్పోయి 72, 784 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో కాస్త కోలుకుంది. ముఖ్యంగా చివరి గంటలో కొనుగోళ్లు జరిగాయి. చివరకు సెన్సెక్స్ 112 పాయింట్ల నష్టంతో 73, 085 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా కోల్పోయి చివరకు 5.4 పాయింట్ల స్వల్ప నష్టంతో 22, 119 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లో ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సుప్రీమ్ ఇండస్ట్రీస్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఆర్ఈసీ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఏంజెల్ వన్, బీఎస్ఈ లిమిటెడ్, ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 68 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 230 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.37గా ఉంది.

# ఎయిర్టెల్ ఐపీఓ ప్లాన్స్..




ప్రముఖ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్టెల్ నుంచి త్వరలో రెండు పబ్లిక్ ఇష్యూలు రాబోతున్నాయి. ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఒకటి కాగా.. డేటా సెంటర్ వ్యాపారమైన ఎన్ఎక్స్ట్రా రెండోది. ఇందులో ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ తొలుత ఐపీఓకు రానుంది. డేటా సెంటర్ వ్యాపారం తర్వాత పబ్లిక్ ఇష్యూగా వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తు లు ఈ విషయాన్ని వెల్లడించారు. ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ 2017లో కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.700 కోట్ల ఆదాయాన్ని, రూ.18.5 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 10 ఏళ్లలో లిస్టింగ్ కావాల్సి ఉన్నందున తొలుత ఎయిర్టె ల్ పేమెంట్స్ బ్యాంక్ ఐపీఓగా తీసుకురానున్నారు. రాబోయే రెండేళ్లలో ఈ ఐపీఓ ఉండే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

మరోవైపు భారతీ ఎన్ఎక్స్ ట్రా పేరుతో డేటా సెంటర్ వ్యాపారం నిర్వహిస్తోంది. ఇందులో 75 శాతం వాటా ఎయిర్టెలు ఉండగా.. కార్లే ఈక్విటీ సంస్థ 24 శాతం వాటా ఉంది. ప్రస్తుతం డేటా సెంటర్ వ్యాపారంలో ఈ కంపెనీకి 12 శాతం మార్కెట్ వాటా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 231.8 కోట్లు లాభాన్ని ఆర్జించిన ఈ సంస్థ.. 1,826 కోట్లు ఆదాయాన్ని నమోదు. చేసింది. రాబోయే రోజుల్లో ఈ విభాగంలో మరింత పోటీ ఉండబోతోందని, తాము కూడా మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది. ఎప్పుడో ఒకప్పుడు మోనటైజ్ చేయాలన్న ఆలోచనలో కంపెనీ ఉంది. అయితే, దీన్ని ఐపీఓకు తీసుకొస్తారా? లేదా ఎయిర్టెల్ తన వాటాను తగ్గించుకుంటుందా అనేది భవిష్యత్లో తెలుస్తుంది.




# పోకో నుంచి 5జీ ఫోన్

షావోమీ అనుబంధ సంస్థ పోకో మరో కొత్త మొబైల్ను విడుదల చేసింది. ఎం సిరీస్లో ఎం7 5జీని లాంచ్ చేసింది. 50 ఎంపీ కెమెరా, 5160 ఎంఏహెచ్ బ్యాటరీతో రూ.10వేలలోపే ఈ ఫోన్ను తీసుకురావడం విశేషం. ఈ ఫోన్లో 6.88 అంగుళాల హెచ్‌ఎం డిస్ప్లే ఇచ్చారు. 120Hz రిఫ్రెష్ రేటు ఉంది. 600 నిట్స్ పీక్ బ్రైట్నెస్ తో ఈ ఫోన్ వస్తోంది. స్నాప్ డ్రాగన్ 4 జనరేషన్ 2 ప్రాసెసర్ అమర్చారు. ఆండ్రాయిడ్ 14 ఆధారిత హైపర్‌ఎస్ పనిచేస్తుంది.

వెనుక వైపు 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 862 కెమెరాతో పాటు మరో కెమెరా ఇచ్చారు. ముందు వైపు 8 ఎంపీ కెమెరా ఉంది. ఇందులో 5160 ఎంఏహెచ్ బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్కు సపోర్ట్ చేస్తుంది. 33W ఫాస్ట్ ఛార్జర్ను బాక్స్ పాటు అందిస్తున్నారు. 5జీ, బ్లూటూత్ 5.0, 3.5 ఎంఎం ఆడియో జాక్, యూఎస్బీ టైప్-సి పోర్ట్ వంటివి ఉన్నాయి. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంది. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 6జీబీం128 జీబీ వేరియంట్ ధర రూ.9999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం128 జీబీ వేరియంట్ రూ.10,999గా పేర్కొంది. ఫ్లిప్కార్ట్లో మార్చి 7 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. మింట్ గ్రీన్, ఓషన్ బ్లూ, సెటైన్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది.

# ఆహో.. అనోరా

### అంగరంగ వైభవంగా ఆస్కార్‌ల పండగ

### ఆనోరా మూవీకి అవార్డులు పంట

**లాస్ఎంజిల్స్, మార్చి 3 (జనంసాక్షి) :** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఏ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా




సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా-2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సునూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.

# గంజాయి నిర్మూలనకు విస్తృత చర్యలు

- 11వేల ఎకరాల నుంచి వంద ఎకరాలకు నియంత్రణ
- ఈగిల్ వ్యవస్థతో నిర్మూలనకు నిరంతర కృషి
- అసెంబ్లీలో వెల్లడించిన హోంమత్రి అనిత



**అమరావతి, మార్చి 3 (జనంసాక్షి) :** గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగల పూడి అనిత తెలిపారు. ఎపిని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. '11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తు న్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లాల వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

# జీవవైవిధ్యాన్ని సంరక్షించాలి

### గుజరాత్‌లో ప్రధాని మోడీ గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ




**గాంధీనగర్, మార్చి 3 (జనంసాక్షి) :** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులో భాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఏ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# అయోధ్యలో ... చెప్పుల తొలగింపు సమస్య

**అయోధ్య,మార్చి3(ఆర్ఎన్ఎ):** ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా భక్తుల రద్దీ అయోధ్యను కూడా తాకడంతో స్థానిక నగర పాలికకు గత నెల రోజులుగా గుట్టలుగా పేరుకుపోతున్న చెప్పుల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. ప్రతిరోజూ లక్షల సంఖ్యలో భక్తులు విడిచిపెడుతున్న పాదరక్షల తరలింపునకు అధికారులు ప్రొక్లెయిన్లు, ట్రాలీలను వాడాల్సి వస్తోంది. ఆలయంలోకి రాక, పోకల నిబంధనలు మార్చడమే ఈ సమస్యకు కారణం. ఆలయ ప్రవేశంలో ఉన్న మొదటి గేటు వద్ద భక్తులు చెప్పులు విడిచిపెడతారు. గుడి లోపల దాదాపు అర కిలోమీటరు మేర ఉన్న వృత్తాకార మార్గాల్లో తిరిగి, దర్శనానంతరం మళ్లీ అదే గేటు నుంచి ఇదివరకు బయటకు వెళ్లేవారు. నెల రోజులుగా విపరీతమైన రద్దీ ఉండటంతో 3వ నంబరు గేటు నుంచి బయటకు పంపుతున్నారు. మళ్లీ మొదటి గేటు వద్దకు వచ్చి చెప్పులు తీసుకోవాలంటే అయిదారు కిలోమీటర్లు నడవాలి. దీంతో చాలామంది వట్టికాళ్లతోనే వెళ్లిపోతున్నారు. ఇదే అసలు సమస్యకు కారణమయ్యింది. చెప్పుల కోసం వెనక్కి వచ్చే ఓపిక లేక చాలామంది వెనుదిరిగి పోవడంతో చెప్పులు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. వీటి తొలగింపు సమస్యగా మారింది.

### యూఏఈలో భారత

# మహిళకు మరణశిక్ష అమలు



యూఏఈలో భారత మహిళ షెహజాది ఖాన్‌కు మరణశిక్ష అమలైంది. తన సంరక్షణలో ఉన్న చిన్నారి మృతి కేసులో హత్య అభియోగాలు నమోదుకావడంతో ఉత్తరప్రదేశ్లోని బాందా జిల్లాకు చెందిన ఆమెకు యూఏఈ ప్రభుత్వం మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. తమ కుమార్తెను రక్షించాలంటూ కుటుంబం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరకు ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఫిబ్రవరి 15నే ఈ శిక్ష అమలైంది. ఈ విషయాన్ని దిల్లీ హైకోర్టుకు విదేశాంగ శాఖ తెలియజేసింది. యూపీలోని బాందా జిల్లా గోయా ముగ్లి గ్రామానికి చెందిన షెహజాది 2020లో కిచెన్లో పనిచేస్తుండగా అగ్నిప్రమాదానికి గురైంది. అనంతరం ఆసుపత్రిలో చికిత్సతో కోలుకుంది. 2021లో ఉజైర్ అనే వ్యక్తి ఆమెను యూఏఈలోని అబుదాబీకి తీసుకెళతానని.. అక్కడ జీవితం బాగుంటుందని ఆశపెట్టాడు. ఆ మాటలు నమ్మి అతడితో వెళ్లింది. ఉజైర్ ఆమెను ఆగ్రాలోని తమ బంధువులైన ఫైజ్, నాడియా దంపతులకు విక్రయించాడు. వారు ఆమెను అబుదాబీకి తీసుకెళ్లారు. చివరికి ఈ వ్యవహారం కోర్టుకు చేరడంతో.. న్యాయస్థానం ఆదేశాలతో ఫైజ్-నాడియా దంపతులపై మానవ అక్రమ రవాణా కేసు నమోదు చేశారు.

మరోవైపు అదే సమయంలో ఫైజ్- నాడియా దంపతుల బిడ్డ బాగోగులు షెహజాదినే చూస్తోంది. అనుకోకుండా ఆ బిడ్డ చనిపోవడంతో.. ఆ దంపతులు ఆమెపై హత్య ఆరోపణలు మోపారు. అక్కడి దర్యాప్తు బృందాలు ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చాయి. షెహజాది మాత్రం ఔషధాల విషయంలో ఆ దంపతులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే చిన్నారి ప్రాణాలు పోయినట్లు చెబుతోంది. కానీ, న్యాయస్థానం మాత్రం ఆమెకు మరణశిక్షను విధించింది. ఇక యూపీలోని ఆమె తండ్రి షబ్బీర్ ఖాన్ తన కుమార్తెను కాపాడాలని ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశాడు.

తాజాగా ఫిబ్రవరి 14వ తేదీన అక్కడి జైలు అధికారులు షెహజాది చివరి కోరిక ఏమిటని అడగ్గా.. కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మాట్లాడతానని అభ్యర్థించింది. దీంతో యూపీలోని ఆమె కుటుంబ సభ్యులతో వారు మాట్లాడించారు. ఈ సందర్భంగా తాను నిర్దోషినని ఆమె కుటుంబం వద్ద కన్నీటి పర్యంతమైంది. తాజాగా ఆమెకు మరణశిక్ష అమలైంది.

# ఉత్తర, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చు..

అమెరికాలోని ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చువ్యాపించింది. ఇప్పటికే వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది దానిని ఆర్పేందుకు తీవ్ర స్థాయిలో యత్నిస్తున్నారు. దక్షిణ కరోలినా రాష్ట్ర అటవీ సంరక్షణ విభాగం ప్రకారం.. ఇప్పటికే 4.9 చదరపు కిలోమీటర్ల మేరకు అటవీ భూమి దగ్ధమైపోయింది. ఇప్పటి వరకు ఈ కార్చిచ్చులో ఎవరు గాయపడినట్లు, ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం లేదు.సౌత్ కరోలినాలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ హెన్రీ మెక్ మాస్టర్ ప్రకటించారు. ఇక పరిస్థితిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నిస్తునట్లు వెల్లడించారు. మొత్తం 175 ప్రదేశాల్లో మంటలు వ్యాపించాయని వెల్లడించారు. నార్త్ కరోలినాలో నాలుగు వేర్వేరు అటవీ ప్రాంతాల్లో రేగిన కార్చిచ్చుతో 161 హెక్టార్లు దగ్ధమయ్యాయి. వీటిల్లో ఉవారీ నేషనల్ ఫారెస్ట్లో చెలరేగిన మంటలు అతి పెద్దవని అధికారులు చెబుతున్నారు. ఈ మంటలు అసలు ఇప్పట్లో శాంతించేలా లేవని అధికారులు చెబుతున్నారు. ఆ దేశ ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఏజెన్సీ అంచనాల ప్రకారం ఈ కార్చిచ్చును తొలుత బుధవారం గుర్తించారు.నాడు కనీసం 84 ఇళ్లను ఇది కాల్చేసింది. అదే సమయంలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం దాదాపు 4,600 మందిని ఇళ్లు ఖాళీ చేయాలని ఆదేశించారు.

# క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలి

**జిహెచ్ఎంసిలో 174 మంది**
**జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్**

హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి)



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ను సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. ఈ నియామకాలు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్పిఎస్సి) ద్వారా గ్రూప్ 4 రిక్రూట్మెంట్లో భాగంగా జిహెచ్ఎంసి కి కేటాయించిన అభ్యర్థుల్లో రిపోర్ట్ చేసిన 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత ఉద్యోగులకు అందజేశారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంత మందికి జీహెచ్ఎంసీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రిలాక్స్ కావద్దని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా అంకితభావంతో పనిచేసి కార్పొరేషన్కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి

సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగికి గుర్తింపుతో పాటు మరింత ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా నగరంలో హెల్త్, శానిటేషన్ నిర్వహణ బాగుండాలని, ఆ విషయంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేసిన గౌరవనీయ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, ఏఎంసి జీవన్ కుమార్, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ల వాగు ప్రాజెక్ట్ని సందర్శించిన ప్రభుత్వ విప్

కథలాపూర్, మార్చి 3 (జనంసాక్షి)



: కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామంలోని ప్రాజెక్టును సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. తెగిపోయిన కాలువను, మత్తడిని పరిశీలించారు. త్వరలోనే ఫిడర్ చానల్ కాలువ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. వాటి నిర్మాణం చేపట్టడం వలన కథాలాపూర్ మండల పరిధిలోని భూషణ్ రావు పేట, ఉటుపల్లి, పెగ్గర్ల, చింతకుంట పరిధిలో చాలా వరకు సాగు నీరు పంట పొలాలకు చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ అధ్యక్షులు అజీమ్, పులి హరి ప్రసాద్, చెదలు సత్యనారాయణ, చేలుక తిరుపతి, ఎన్ శేఖర్, ముదం శేఖర్, తలారి మోహన్, చిన్నారెడ్డి, వాకిటి రాజారెడ్డి స్వామిరెడ్డి లక్పతి నాయక్, రాజేశ్వర్ రెడ్డి కూన శ్రీనివాస్ మాజీ సర్పంచ్, మరియు అభిమానులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును ఉప సంహరించుకోవాలి

**ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు**

గద్వాల నడిగడ్డ, మార్చి 3 (జనంసాక్షి)



వక్ఫ్ బిల్లును ఉప సంహరించుకోవాలని ప్రభుత్వానికి మీద్వారా తెలియజేయాలని అఖిలపక్ష కమిటీ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దేశంలో రోజురోజుకు మత మైనార్టీలపై దాడులు సర్వ సాధారణమయ్యాయని, కేంద్ర, ప్రభుత్వ వత్తాసుతోనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయనే ఆరోపణ, వేదన వారిలో వుందని, అగ్నికి ఆజ్యం పోసినట్లు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లు తేవటం వల్ల తమ హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నదని, తమ తిండిపై, సాంప్రదాయాలపై దాడి జరుగుతున్నాదని వక్ఫ్ ఆస్తులపై బోర్డుకు వున్న పరిమిత మైన అధికారాలను కూడ తీసి వేస్తున్నదని ,వారి హక్కులపై దాడి ఖండిస్తూ ఈనెల 1 న గద్వాలలో రాజ్యాంగ పరిరక్షణ – వక్ఫ్ బిల్లు పై పౌర చర్చ సదస్సు అనేక మంది మేదావులు, మతపెద్దల, పౌరసమాజం ఆధ్వర్యంలో జరిగిందని,ఈ చర్చలో వక్ఫ్ బిల్లు సవరణను ప్రభుత్వం విరమిచు కోవాలని మీ ద్వారా విన్న విస్తున్నామని, అదేవిధంగా జిల్లా మత సామరస్యాన్ని కాపాడానికి మీ వంతుగా సభలు, సమావేశాలు నిర్వహించి ఆదర్శ వంత మైన జిల్లా గా రూపు దిద్దాలని పౌర సమాజం తరుపున తమరికి విజ్ఞప్తి చేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అద్వకేట్ మధుసూదన్, మౌలానా మొహమ్మద్ అబ్బాస్, జమీయత్ – ఉలేమా –

హింద్ ప్రెసిడెంట్, అతి కూర్ రెహమాన్, మైనారిటీ సబ్ ప్లాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇసాక్,బి ఆర్ ఎస్ వి కోఆర్డినేటివ్ కురువ పల్లయ్య, టీపీఎఫ్ శంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ భాష, వాల్మీకి,బహుజన రాజ్యసమితి,మౌలానా ఖదీర్,మహబూబ్ అలీ, ఆటో చాంద్, రహమతుల్లా,టవర్ మక్బుల్, ఇలియాస్, సాధాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్ల రెగ్యులరైజ్ సద్వినియోగం చేసుకోండి

**మణికొండ కమిషనర్ ప్రదీప్ కుమార్**

రాజేంద్రనగర్, మార్చి3(జనం సాక్షి)

రాష్ట్ర ప్రభత్వ ఆదేశాల మేరకు 2020 సం.లో రూ.1000 చెల్లించి ఎల్ఆర్ఎస్ కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతి లేని లే అవుట్ల లోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనే సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు కావున అనుమతి లేని లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, మార్చి 31వ తేది లోపల ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీ కూడా ప్రకటించిందని. కావున ఈ అవకాశం ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఇతర సందేహాలు ఏవైనా ఉంటే మణికొండ మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన 8341912912 హెల్ప్ డెస్క్ కు సంప్రదించాలని అన్నారు.

# సాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడండి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 3 (జనం సాక్షి )



రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై సోమవారంం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్ , ట్రాన్స్కో, వ్యవసాయ, ఇరిగేషన్, పౌరసరఫరాల, ఉద్యానవన అధికారులతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ, వ్యవసాయ, విద్యుత్తు, ఇరిగేషన్, ఉద్యాన, శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేస్తూ వేసవిలో పంటల ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన సహాయాన్ని అందించాలని, ముఖ్యంగా నీటి నిర్వహణ, మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని దానికనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ ట్రాన్స్కో శంకర్, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పథకాలను సాధించిన పోలీసులు



అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)

మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడలు రెండు నెలల పాటు కరీంనగర్ లో నిర్వహించిన పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా నుండి పాల్గొన్న పోలీసు సిబ్బందికి 8 రంగాలలో 10 పథకాలను సాధించడం జరిగిందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. పథకాలను ఏడుగురు సిబ్బంది సాధించడం హర్షనీయం అన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో సిబ్బందిని ఆహ్వానించి సాధించిన పథకాలను ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిరంతరంగా కఠోర శ్రమ వల్ల భవిష్యత్తులో మరిన్ని పథకాలను సాధించవచ్చు పోలీసు క్రీడాకారులకు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని వారిని అభినందించారు.

# మణికొండలో అగ్నిమాపక కేంద్రం సర్వీసును ఏర్పాటు చేయాలి




రాజేంద్రనగర్, మార్చి4(జనం సాక్షి)

: మణికొండ మున్సిపాలిటీలో అగ్ని ప్రమాదాల నివారించేందుకు అగ్నిమాపక కేంద్రం సర్వీసును ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు అగ్నిమాపక కేంద్రం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెండు లక్షల పై చిలుకు గల జనాభా గల మణికొండ మున్సిపాలిటీలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలను ప్రాణం నష్టం జరగకుండా నివారించేందుకు మణికొండ మున్సిపాలిటీలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని సోమవారం మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి నానక్రాంగుడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అగ్నిమాపక దళ కెంద్రం వెళ్లి సదరు అధికారి డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలసి ఫైర్ సర్వీస్ లేని లోటును తెలియపరుస్తూ వెంటనే అగ్నిమాపక కేంద్రం సెంటర్ ను ఏర్పాటు చేయాలని వినతి పత్రం ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ముఖ్య కార్యదర్శి జి.నరేందర్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, జి.విఠల్, ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, యాలాల కిరణ్, కె.ప్రవీణ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరీఫ్ మహమ్మద్, సుమన్, యాలల బెన్నీ, అశ్వక్ అలి, శేఖర్ పాల్గొన్నారు.

# వేగంగా సహాయక చర్యలు



**ఎస్ఎల్బిసి సొరంగంలో కన్వేయర్ బెల్ట్ పనులు వేగవంతం**

**సహాయక బృందాల అధికారులతో సమీక్ష**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి3(జనంసాక్షి):

ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో సోమవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ)లో సొరంగం లో జరుగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మెనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కన్వేయర్ బెల్ట్ మరమ్మత్తు పనులు వేగవంతం చేసి ఎస్ఎల్బీసీ ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. డీ%-% వాటరింగ్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, రెస్క్యూ ఆపరేషన్లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలకు ఎదురవుతున్న సమస్యలపై విశ్లేషించారు.సహాయక చర్యల్లో పాల్గొంటున్న 12 సంస్థలకు సంబంధించిన బృందాలతో అధికారులు సహయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక అధికారులతో సలహాలు, సూచనలు తీసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో సొరంగం లో మట్టి, బురద, కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినయోగించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగంలోకి మీద నుంచి, ఇరువైపుల నుంచి నీరు రాకుండా అలాగే సొరంగంలో ఇప్పటికే నిలువ ఉన్న నీటిని తొలగించే ప్రక్రియను వేగవంతం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా యంత్రాలు నిరంతరం పని చేస్తున్నాయని అధికారులు వివరించారు.

# పవిత్ర రంజాన్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 3 (జనం సాక్షి )



పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్,తో కలిసి రంజాన్ మాసం పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్యారోగ్య, ఆర్,బీ, విద్యుత్, పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు. మతపెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా ఏమైనా సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ సమన్వయ సమావేశంలో ఆర్డీఓలు మెదక్ ఆర్డిఓ రమాదేవి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జమ్మల నాయక్ మునిసిపల్ కమిషనర్స్, సంబంధిత ఇతర శాఖల అధికారులు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక సాంకేతిక విద్య



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 3 (జనంసాక్షి)

ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అభ్యర్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులను మండల తహశిల్దార్ సతీష్, ఎ.టి.సి. ప్రిన్సిపల్ దేవానంద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆధునిక రంగాలలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా వివిధ అత్యాధునిక సాంకేతికత కోర్సులను అందించడం జరుగుతుందని, వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ దశ దిశ మారనుంది**

**రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఎన్ ఓ సి కొరకు ఒక్కసారైనా ప్రయత్నం చేశారా**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**వరంగల్ బ్యూరో, మార్చి (జనం సాక్షి)** : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు , హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్లే ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పునరుద్ఘటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ దశ దిశ మరబోతుందని ఎంపీ స్పష్టం చేశారు. తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ నాయకుల తీరు విచిత్రంగా ఉందని, పనిచేసింది ఒకరైతే మేమే తెచ్చామని చెప్పుకొవడం సిగ్గు చేటు అని విమర్శించారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఎన్ ఓ సి కొరకు ఒక్కసారైనా ప్రయత్నం చేశారా అంటూ సూటిగా ప్రశ్నించారు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో దీనిపై సీఎం రేవంత్ రెడ్డి పౌర విమాన యానశాఖతో చర్చించి గత నెల 25న ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ కు లేఖ రాయడం జరిగిందని పేర్కొన్నారు. దీనిని హెచ్ఏఎల్ కు పంపడంతో అక్కడి నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ రావడంతో మామనూరు ఎయిర్ పోర్ట్ కు కేంద్రం అనుమతినిచ్చిందని తెలియజేశారు. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలియజేసారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం అద్భుతంగా ఉండబోతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిగారు ఏయిర్ పోర్ట్ అభివృద్ధితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్, ఐటి, పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు.వరంగల్ మహానగరంలో 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు. రైల్వే సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. రైల్వే డివిజన్ ఏర్పాటు విషయం పై కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కులుస్తామని తెలిపారు. కాజీపేట రైల్వే బ్రిడ్జి పనులు త్వరలోపూర్తవు తాయన్నారు.

వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు అందరం కలిసి కట్టుగా జిల్లాను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలుకే..

**రూ.10 వేల జరిమానా కూడా..**

**డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్..**

**భూపాలపల్లిలో స్కానింగ్ మిషన్లపై స్పెషల్ డ్రైవ్..**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించడం జరుగుతుందని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వైద్యాధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఆర్ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్స్ లో స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్ నెల నుండి మూడు నెలల వరకు నిర్వహించిన గర్భిణీల స్కానింగ్ వివరాలను ఫార్మ్ ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు, అనంతరం స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణీలకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమన్నారు. స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలన్నారు. జిల్లాలో మొత్తం 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా, 5 సెంటర్లను తనిఖీ చేయడం జరిగిందని, మిగతా సెంటర్లను కూడా తొందరలోనే తనిఖీ చేస్తామని తెలిపారు. నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష**



**వరంగల్ బ్యూరో, మార్చి 03 (జనం సాక్షి)**

ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం**



**మంథని, (జనంసాక్షి)**

తెలంగాణ సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య సోమవారం కలిశారు. ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పిల్లలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చొరవచూపాలనిమంత్రికి విజ్ఞప్తి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కోర్సులపై శిక్షణ ఇచ్చి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను చూపాలని కోరారు. అలాగే పాలకుర్తి మండలంలో పదవ తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం దూర ప్రాంతలైన గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్ లకి ఉన్నత పై చదువుల కోసం వెళు న్నారని విద్యార్థులు ఇబ్బంది లు ఎదుర్కోకుండా పాలకుర్తి మండలం లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ రహదారి బసంత్ నగర్ వరకు రోడ్ వెడల్పుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి అని కోరారు. జీడీ నగర్ లో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు మహిళ సమైక్య కమ్యూనిటీ బిల్డింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు సహకరించాలని అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న భీవండి కార్పొరేటర్



**రుద్రంగి మార్చి 3 (జనం సాక్షి)**

మహారాష్ట్రలోని భీవండి మున్సిపల్ కు చెందిన కార్పొరేటర్ రవి పాటిల్ సోమవా రం వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. ఆయన వెంట పవన్, రామా పూజారి, ప్రసాద్ బాయ్, తిరుమల, తదితరులు ఉన్నారు.

# రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి

**మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు.**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 03 (జనంసాక్షి) :**

కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

# డీజే సౌండ్స్ పెడితే జైలుకే

**-సీఐ మహేందర్ రెడ్డి**



**పాలకుర్తి, మార్చి 03 (జనంసాక్షి)** వివాహ, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని,డీజే లను సీజ్ చేస్తామని పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి అన్నారు, సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదవ తరగతి ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు, సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజేల యజమానులపై, వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపిస్తామని హెచ్చరించారు, ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధుల కు, చిన్న పిల్లలకు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని పేర్కొన్నారు.

# డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులకు విశ్వ శాంతి ఉగాది జాతీయ పురస్కారం



**వరంగల్ ఈస్ట్, మార్చి 03(జనం సాక్షి) :**

శ్రీ ఆర్యాణి సకల వేదిక ఆధ్వర్యాన రవీంద్ర భారతి లో జరిగిన కార్య క్రమం లో వ్యాఖ్యాత, గాయకులు డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యుల కు విశ్వ శాంతి జాతీయ ఉగాది పురస్కారం ప్రధానం చేసి సత్కరించింది.సంస్థ అధినేత డాక్టర్ దూడపాక శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ప్రముఖసినీ దర్శకులు సముద్ర మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న వారిని అవార్డుల తో సత్కరిస్తున్న సంస్థ అధ్యక్షులు డాక్టర్ దూడపాక శ్రీధర్ గారికి అభినందన లు తెలియచేస్తు మరెన్నో గొప్ప కార్య క్రమాలు నిర్వహించాలని అంటూ అవార్డు గ్రహీతలందరికి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్య క్రమంలో నటి మోడల్ మిస్ యూనీవర్స్ ట్రాన్స్ కుమారి మేకల హర్షిణి, సంగీత నాట్య గురువు బి. కె అపర్ణ, కవి విమర్శ కులు శతాధిక పుస్తక ప్రచురణ కర్త డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, కళాపోషకులు, పారిశ్రామిక వేత్త శ్రీ అరిసేన పల్లి శ్రీనివాస్,సీనియర్ సెలబ్రేటి మేకప్ ఆర్టిస్ట్ శ్రీమతి కుంచాల లావణ్య, సెలబ్రేటి ప్రోమేకప్ ఆర్టిస్ట్ శ్రీమతి తుమ్మ స్రవంతి అతిధులుగా పాల్గొన్నారు.సంస్థ ప్రధాన కార్య దర్శి మణి రాయల్ వందన సమర్పణ చేశారు.

ఈ కార్య క్రమానికి వ్యాఖ్యాత గా డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులు వ్యవహరించినారు.ఉభయ తెలుగు రాష్ట్రాల లోని యాబయి కి పైగా విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న వారికి జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు అందచేసి సత్కరించింది.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

**- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**జనగామ ప్రతినిధి, మార్చి 03(జనంసాక్షి ):**

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఏ విధంగానైతే ఏకమై పోరాడారో అదే స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సోమవారం జనగాం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు మేలు కంటే కీడే ఎక్కువగా జరిగిందని, దాదాపు పదేళ్లు అధికారంలో కొనసాగిన గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వాలతో పాటు కొన్ని జర్నలిస్టు సంఘాలు కూడా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నాయని, జర్నలిస్టుల పక్షాన ఉండాల్సిన సంఘాలు పాలకుల పక్షాన నిలిచి సమస్యలను పక్కన పెడుతున్నాయని ఆయన విమర్శించారు. ఒక యూనియన్ పదేళ్లు ప్రభుత్వానికి తొత్తుగా మారి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఇంకొక యూనియన్ ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారి జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి సంఘాలను నమ్మి జర్నలిస్టులు మోసపోతున్నారని, జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని, హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టులు సమస్యలపై సమిష్టిగా పోరాటాలకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మొదటి సభ్యత్వంను నీల నరేశ్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కొలుపుల వివేకానంద, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్, నాయకులు నీల నరేష్ బాబు, జానకి రాములు,నాసగోని శ్రీనివాస్, చింతకింది కృష్ణమూర్తి, మంగ శంకర్,బొడ్డు రంజిత్,గుండా రాజు, గూడూరు కరుణాకర్,గూడూరు లెనిన్,బొడ్డు పవన్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్

- పంటలు పండించిన రైతులే సాక్ష్యం
- అబద్దాలు చెప్పడమే రేవంత్ దినచర్య
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి, మార్చి03 (జనంసాక్షి):** పచ్చబడ్డ పాలమూరు జిల్లాకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చిరునామాగా నిలిచారని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు.పాలమూరు జిల్లాకు కేసీఆర్ ఏమీ చేయలేదంటున్న రేవంత్ రెడ్డి కి అబద్దాలు మాట్లాడడమే దినచర్యగా మారిందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ అధికారిక సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు పాలకులు కావడం మన దౌర్భాగ్యం అన్నారు.కేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకోవాలని హితవు పలికారు.ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి చేయాల్సిందేమిటో వదిలేసి, వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే పరిపాటిగా మారిందన్నారు.రూ.వెయ్యి, 1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూడకుండా, పూర్తి చేసి నిబద్దత, చిత్తశుద్దిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదన్నారు. ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారని, తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.అంతిమంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే అని, అందుకే ఆయన జాతిపిత అయ్యాడన్నారు.దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నోళ్ళు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారని,కాని స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్ల జైలు జీవితం గడిపితే,జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైల్లో ఉన్నారని గుర్తు చేశారు.నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో ఆయన పాత్ర విస్మరించలేనిదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ లేదని పాత్ర లేదు కాబట్టే ,తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారని దుయ్యబట్టారు.తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారని దెప్పి పొడిచారు. తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ప్రజలే చెబుతారన్నారు. ప్రతి దానికి కేసీఆర్ గారిని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదని, వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారని నిరంజన్ రెడ్డి విమర్శించారు.కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయని, అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మంజూరు చేసిన మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయగా, అవి ఇప్పుడు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని,వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేస్తే,ప్రస్తుతం కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడు.2014 తెలంగాణ ఏర్పాటుకు ముందు పాలమూరులో అంతకుముందు జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు కింద 12 వేల ఎకరాలకు మినహా పాలమూరులోని ఏ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు ఇవ్వలేదు. ఆ తర్వాత జొన్నలబొగుడ, గుడిపల్లి పంప్ హౌస్ లు పూర్తి చేసి సాగునీళ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలోనే. కాంగ్రెస్ వల్ల దేశానికి, రాష్ట్రానికి నష్టం జరిగింది అని చెప్పి బీఆర్ఎస్ లో చేరి మంత్రి అయిన జూపల్లి క్రిష్ణారావు, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్ హయాంలో అసలు ఏ పని జరగలేదు అని అంటున్నాడు.తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఐదేళ్లు మంత్రిగా పాలమూరు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేశాం.వనపర్తి రాజకీయాలను తాను కలుషితం చేశానని రేవంత్ రెడ్డి అనడాన్ని ప్రజలు ఈసడించుకుంటున్నారని అన్నారు.తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు.మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ?వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు.ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది. ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు .నిన్న వనపర్తి వెళ్లిన రేవంత్ రెడ్డి పశ్చాత్తాపం ప్రకటించాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నష్టాలను పూడ్చుకునే యత్నం

- వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రికల్




**ముంబై, మార్చి3 (జనంసాక్షి) :** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బందికి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెలల వ్యవధిలో ఓలా (క్షైజీ) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండోసారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగించింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్‌ఎస్‌ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

# రఘు, గజేంద్ర, లక్ష్మణ్‌లను వెంటనే విడుదల చేయాలి

- ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్

**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** చత్తీస్గడ్ రాష్ట్రంలో మూలవాసి బచావో మంచ్ మాజీ అధ్యక్షుడు రఘు మిడియానిని ఎన్ఎస్ఐఏ పోలీసులు రాయపూర్ లో 27-2-2025 నాడు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తీవ్రంగా ఖండించింది. రఘును బేషరతుగా విడుదల చేయాలని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. చత్తీస్గడ్ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘణ విచ్చలవిడిగా కొనసాగుతున్నదని, మేధావులు ఆలోచనా పరులు చత్తీస్గడ్ రాష్ట్రంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనలను తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేసింది. లక్ష్మణ్ గడ్డం, నారాయణ్ రావు, భవాని, జాన్, చంద్ర మౌళి టిపిఎఫ్ రాంబాబు, పిడియం రాజు మాట్లాడుతూ చత్తీస్గడ్ రాష్ట్రంలో ఆదివాసుల పైన మావోయిస్టుల పైన జనవరి 2024 నుండి ఉధృతంగా మొదలైన ఎన్కౌంటర్ల పర్వం ఇప్పటికినీ నిరంతరంగా కొనసాగుతున్నదని, 14 నెలల కాలంలో 434 మందిని కేంద్ర ప్రభుత్వం పొట్టన పెట్టుకున్నారని, ఆ రాష్ట్రంలో పోలీసు క్యాంపులు ఎత్తివేయాలని ప్రజాస్వామిక డిమాండ్ తో ఆదివాసీలు సిలింగేరులో ప్రజాస్వామికంగా ధర్నా గత 4 సంవత్సరాలు గా కొనసాగిస్తున్నారని, ఈ ధర్నా పైన పోలీసులు కాల్పులు జరిపి తే ఒక గర్భిణీ స్త్రీ ప్రాణాలు కోల్పోయింది. ఎంతోమందికి గాయాల పాలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో మూలవాసి బచావో మంచ్ అనే సంస్థను ఆదివాసీలు ఏర్పాటు చేసుకున్నారని, రఘు కూడా ఈ సంస్థ ఏర్పాటు లో ఒక వ్యవస్థాపక సభ్యుడని తెలిపారు. ఈ సంస్థ ఆదివాసీల పైన జరుగుతున్న మారణ హెరీమానికి వ్యతిరేకంగా, పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా, పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ల రోడ్ల రహదారుల విస్తరణకు వ్యతిరేకంగా శాంతియుత కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. అప్రజాస్వామిక యుద్ధ పరిస్థితులను బాహ్య ప్రపంచానికీ చేర వేస్తున్నాడనే నెపంతో జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ ను ఈపాటికే హత్య చేశారని, ఈ కారణం చేత మూలవాసి బచావో మంచ్ అనే సంస్థను ప్రభుత్వం నిషేధించిందని, పైగా ఇప్పుడు ఆ సంస్థకు సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేసి జైలు పాలు చేస్తున్నారని, ఈ సంస్థకు చెందిన గజేంద్ర మడావి, లక్ష్మణ్ అనే కార్యకర్తలను ఈపాటికే అరెస్టు చేసి జైలుకు పంపారని తెలిపారు. ఈ సంస్థకు, ఈ సంస్థలో పనిచేస్తున్న కార్యకర్తలకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని నెపంతో అరెస్టులు కొనసాగిస్తున్నారని, మావోయిస్టుల సహకారం లేకుండా ఆదివాసీలు సొంతంగా ఏ పని చేయలేరని ఎన్ ఐ ఏ అధికారులు బలంగా విశ్వసిస్తు న్నారని, అయితే ఆదివాసీల ఉద్యమాలు ఈ నాటివి కావని తెలిపారు. ఎన్ ఐ ఎ పుట్టక ముందు నుంచి కూడా ఆదివా సీలు పోరాటం చేస్తున్నారని, ఆదివాసి ల మూల మూల వాసి బచావో మంచ్ పైన విధించిన నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని, రఘు, లక్ష్మణ్, గజేంద్రులను వెంటనే విడుదల చేయాలని, ఛత్తీస్ ఘడ్ లో వెలసిన పోలీస్ క్యాంపు లను ఎత్తివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని, ఆదివాసి మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిలిపివేయాలని, మావోయిస్టులను ఆదివాసులను ఎన్కౌంటర్ చేయడాన్ని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు.



# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇంజులరెడ్డి, సునీతజోసి కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. తేదీ 6,7,8 లలో క్రీడలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ శారీరక విద్య కళాశాల (ఆట స్థలంలో )జరుగుతాయని తెలిపారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శు భాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మహిళా చైర్పర్సన్ ఇంజులా రెడ్డి పావని డాక్టర్ సునీత జోషి డాక్టర్ అమరావతి జ్యోతి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అసిస్టెంట్ అధ్యక్షులు, ఆశన్న ఎంఎ ఖాదర్ సెక్రెటరీ, శ్రీరామ్ జాయింట్ సెక్రెటరీ. జాయింట్ సెక్రటరీ జి వెంకటరమణారెడ్డి బీసీ వెల్ఫేర్ నుండి అపర్ణ సంధ్య. నాగలక్ష్మి స్నేహాలి. ఎమ్మార్వో సునీత తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు

# కేంద్రాలను ప్రారంభించాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పొద్దు తిరుగుడు పంట చేతికి వచ్చి అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో పండిన పంటను రైతులు తక్కువ ధరలకే వ్యాపారులకు అమ్మకొని నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 16,840 ఎకరాలల్లో రైతులు పొద్దుతిరుగుడు పంటను సాగు చేశారు. ఒక ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు పొద్దు తిరుగుడు దిగుబడి వస్తోందని, కేంద్ర ప్రభుత్వం క్వింటాలకు రూ.7,280 మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు. కానీ పంట చేతికి వచ్చి పంటను అమ్ముకోవడానికి రైతులు వ్యవసాయ మార్కెట్లలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వం ఇంకా కొనుగోళ్లను చేపట్టకపోవడంతో అక్కడ వ్యాపారస్తులు రూ.4,800 నుంచి రూ.5,200 క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దీంతో రైతులు క్వింటాలుకు రూ.2,000 నష్టపోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని, నూనె గింజల పంటను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా పొద్దుతిరుగుడు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఈ సారి కూడా మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# రంగనాయక్‌సాగర్‌ను పరిశీలించిన అధికారులు



**హైదరాబాద్, ఫిబ్రవరి3 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్‌ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచంద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్‌లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెళ్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్‌లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.

# కాంగ్రెస్ మహిళా కార్యకర్త హిమాని నర్వాల్ హత్య


- సిట్ దర్యాప్తు వేగవంతం: ఒకరి అరెస్ట్

**న్యూఢిల్లీ, మార్చి 3 (జనంసాక్షి) :** కాంగ్రెస్ మహిళా కార్యకర్త హిమాని నర్వాల్ (23) హత్య కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. మార్చి 1న రోహ్‌తక్-ఢిల్లీ హైవేలోని సంప్లా బస్టాండ్ సమీపంలో సూట్‌కేస్‌లో నర్వాల్ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఈ కేసు దర్యాప్తు కోసం హర్యానా ప్రభుత్వం..సిట్ ఏర్పాటు చేసింది. ఇక రంగంలోకి దిగిన సిట్ బృందం.. సోమవారం ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఝజ్జర్‌గా గుర్తించారు. నిందితుడు నర్వాల్‌కు పరిచయం ఉన్న వ్యక్తేనని పోలీసులు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు నిందితుడిని.. పోలీస్ కస్టడీ కోరతామని సిట్ తెలిపింది. ఇద్దరి మధ్య వ్యక్తిగత ఘర్షణ ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నర్వాల్.. రోహ్‌తక్‌లోని విజయ్ నగర్‌లో నివసిస్తోంది. శనివారం రోహ్‌తక్ జిల్లాలో సూట్‌కేస్‌లో ఆమె మృతదేహం దొరికింది. శరీరంపై గాయాలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉంటే హంతకులను అరెస్ట్ చేసే వరకు దహనం చేయమని బాధితురాలి తల్లి కన్నీటి పర్యంతం అయింది. కాంగ్రెస్‌లో తమ కుమార్తె ఎదుగదలను ఓర్వలేకే ఈ హత్యకు పాల్పడ్డారని బాధితురాలి తల్లి సవిత పేర్కొంది. తమ కుమార్తె.. పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తుందని.. రాహుల్ గాంధీ జోడో యాత్రలో కూడా చురుగ్గా పాల్గొందని గుర్తుచేసింది. పార్టీ కోసం తమ కుమార్తె జీవితం అంకితం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది.

## ఆస్తి కోసం తల్లిని హత్య చేసిన తనయుడు

**హైదరాబాద్, ఫిబ్రవరి3 (జనంసాక్షి) :** నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కనికరం ఓ కసాయి హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే... తెల్లాపూర్ దివినో విల్లాస్‌లో నివాసముంటున్న రాధిక (52) ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి సోమవారం ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. ఈక్రమంలో తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు. గమనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తీక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద కారు బీభత్సం



**హైదరాబాద్, ఫిబ్రవరి3 (జనంసాక్షి):** ఎన్టీఆర్‌ఘాట్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఓ కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న కారు ఫుట్‌పాత్‌పైకి ఎక్కింది. అయితే రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభంతో పాటు రెండు చెట్లు ధ్వంసమయ్యాయి. గత అర్ధరాత్రి సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఫుట్‌పాత్‌పై ఉన్న కారును అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. కారు నెంబర్ ఆధారంగా వాహనం ఎవరిది అనే దానిపై ఆరా తీస్తున్నారు పోలీసులు. కారు 120 కిలోమీటర్ల స్పీడు పైగానే కారు వచ్చి డివైడర్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో ఎవరైనా ఉండి ఉంటే ఎంతటి ఘోరం జరిగేదని చర్చించుకుంటున్నారు. రెండు భారీ చెట్టు ధ్వంసమయ్యాయంటే కారు ఎంత వేగంగా వచ్చిందో అర్థం చేసుకోవచ్చని జనాలు చెప్పుకుంటున్నారు.

## 8న హామీలు అమలు చేయకపోతే

# 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

- మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం
- బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి3 (జనంసాక్షి) :** మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370